POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡم    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعود

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు:
సయ్యద్ రసూల్
నియాజ్
ఉపసంపాదకులు:
ముహమ్మద్
అక్బర్

# బదర్
తెలుగు వార పత్రిక
The Weekly
BADAR
Qadian
Telugu

సంపుటి
2
సంచిక
42-43
వార్షిక చందా
300/-రూ॥

www.akhbarbadrqadian.in

19-26 అక్టోబర్ 2017, 28 మొహర్రం, 5 సఫర్ 1439, 19-26 ఇఖాహ్ 1396, హి.శ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు.

**(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

**కొన్ని వేల మంది తమ ప్రాణాలను కూడ లెక్క చేయకుండా నా అవసరాలను తీర్చుటకు సిద్ధముగా ఉండేవారు. తమ ధనమును ఈ దైవ కార్యములో వెచ్చించుటకు నాకు అప్పగించేవారు. వారి హృదయాలు నా అభిమానంతో నిండి ఉన్నాయని నేను గ్రహించాను. మరి కొందరిని ఒకవేళ మీరు నా కోసం మీ ధనమును, ప్రాణాలను అర్పించమని ఆదేశించినచో వారు ఏలాంటి సంకోచం లేకుండా వదులుటకు కూడ సిద్ధముగా ఉన్నారు.**

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

71వ నిదర్శనము: సయ్యద్ హామిద్ షా సయాల్కోట్ గారు నాకిట్లు వ్రాసిరి: సయాల్కోటికి చెందిన హాఫిజ్ సుల్తాన్ హుజూర్ గారి బద్ధ శత్రువు. అంతేగాకా హుజూర్ గారు ఒకసారి సయాల్కోట్‌లో పర్యటిస్తున్న సమయంలో హుజూర్ గారిపై మట్టి పోసుటకు కూడ ఇతడు ప్రయత్నించాడు. చివరికి ఇతడు 1906లో మహామ్మారికి గురి చెంది మరణించెను. ఇతని కుటుంబ సభ్యులలో కూడ 9 నుండి 10 మంది ఈ మహామ్మారికి గురి చెంది మరణించిరి. హుజూర్ గారి మరో బద్ధ శత్రువు హకీం ముహమ్మద్ షఫి, ఇతడు కూడ సియాల్కోట్‌కు చెందిన వాడు. ఇతడు ముందుగా హుజూర్ గారి బైఅత్ చేసినను తరువాత కాలంలో బైఅత్‌ను రద్దుపర్చుకొనెను. ఈ విషయం కూడ సయాల్కోట్ నగరమంతయు తెలిసిపోయినది. పైగా ఇతడు మదర్సతుల్ ఖురఆన్‌ను కూడ స్థాపించినాడు. ఈ దురదృష్ట వంతుడు అతని దుర్మార్గపు ఆలోచనల వలన బైఅత్ నిబంధనలకు కట్టుబడి ఉండలేక పోయాడు. అతనికి తోడుగా సయాల్కోట్ నగరంలోని లోహారం వీధిలో గల హుజూర్ వ్యతిరేకులు నిలిచినారు. చివరికి వారందరు ప్లేగ్ వంటి మహామ్మారికి బలైనారు, అతని భార్య, అతని తల్లి, అతని సోదరుడు ఇలా ఒక్కొక్కరు ప్లేగ్ వ్యాధి వలన మరణించిరి. వీరే గాకుండా అతడు స్థాపించిన మదర్సాకు విరాళంలు ఇచ్చువారు కూడ ఆ మహామ్మారికి గురై నాశనమైనారు.

అదే విధముగా సయాల్కోట్‌కు చెందిన మరొక వ్యక్తి మిర్జా సార్ధార్ భేగ్ ఎల్లప్పుడు దుషించడమునే తన కర్తవ్యముగా భావించి అందులో హద్దు మీరి పోయెను. ఎల్లప్పుడు అపహాస్యించేవాడు, అవమానించేవాడు. కించ పరుస్తూ మాట్లాడేవాడు, చివరికి అతడు కూడ ప్లేగ్ వ్యాధికి బలైనాడు. ఒక రోజు అతడు జమాఅత్ అహ్మదియ్యా ఒక సభ్యున్ని హేళన చేస్తూ ప్లేగ్ వ్యాధి, ప్లేగ్ వ్యాధి అని పదే పదే అరుస్తున్నారు, ఆ వ్యాధి నాకు సోకినప్పుడే నేను దానిని నమ్ముతానని ప్రగల్భాలు పలికాడు. చివరికి అతడు హేళన చేసిన రెండో రోజే ప్లేగ్ వ్యాధికి గురి అయ్యి మరణించెను.

72వ నిదర్శనము: నన్ను తీవ్రంగా వ్యతిరేకించే వారిలో కొందరు ముబాహిలా సందర్భమున లా నతుల్లాహి అలల్ ఖాజిబీన్ అని శపించిరి. కాని చివరికి వారే దేవుని ఈ శిక్షకు గురి అయ్యి మరణించిరి. వారిలో ఒకరు మౌల్వీ రషీద్ అహ్మద్ గంగోయి, వీరు ముందుగా కంటి చూపు కోల్పొయిరి, ఆ తరువాత పాము కాటు వేయడం వలన విషం ఎక్కి మరణించిరి. మరి కొందరు ముందుగా పిచ్చి వారైనారు, ఆ తరువాత మరణించారు. వారిలో మౌల్వీ షా దీన్ లుధ్యాన్వీ, మరియు మౌల్వీ అబ్దుల్ అజీజ్ మరియు మౌల్వీ ముహమ్మద్, మౌల్వీ అబ్దుల్లాహ్ లుధ్యాన్వీ మొ॥ వారు నన్ను వ్యతిరేకించడంలో ఎల్లప్పుడు ముందు ఉండేవారు. చివరికి వీరు కూడ మరణించిరి. అదే విధముగా అబ్దుర్రహ్మాన్ మోహిద్దీన్ లఖూకే కూడ తనపై దైవవాణి అవతరించినదని, ఇరువురిలో అసత్యవంతున్ని సత్యవంతుని జీవితంలో దేవుడు నాశనం చేయాలని శపించిన తరువాత కొన్ని రోజులకే మరణించెను.

73వ నిదర్శనము: అదే విధముగా గులాం దస్తగీర్ ఖసూరీ స్వయముగా నాతో ముబాహిలా చేసెను. ఆ తరువాత తన పుస్తకంలో అసత్యవంతున్ని దేవుడే నాశనం చేయుగాకా అని శపిస్తూ వ్రాసెను. అతను శపించిన కొన్ని రోజుల తరువాతనే హఠాత్తుగా మరణించెను. ఒక్కసారి ఆలోచించినచో నన్ను వ్యతిరేకించే మౌల్వీలకు ఇవి నా సత్య నిదర్శనముగా కనిపించడం లేదా?.

74వ నిదర్శనము: అదే విధముగా నేను మౌల్వీ ముహమ్మద్ ఉస్సెన్ ఖీం గురించి నా పుస్తకములో విశదీకరించి పేర్కొనట్లుగానే నా భవిష్యవాణి ప్రకారం అతడు మరణించెను.

75వ నిదర్శనము: నేను నా పుస్తకము నూరుల్ హఖ్ లో గల పుట 35-38 వరకు ఒక భవిష్యవాణిని పేర్కొంటిని. ఆ భవిష్యవాణి ఏమిటనగా, రమజాన్ మాసంలో ఏర్పడే సూర్య, చంద్ర గ్రహణాలు వాస్తవానికి దేవుని శిక్షకు కారణమగును. చివరికి ఆదే విధముగా భవిష్యవాణి ప్రకారం ప్లేగ్ వ్యాది ఎంత భయంకరముగా ప్రభలినదనగా సుమారుగా మూడ లక్షల మందికి పైగా ఆ మహామ్మారికి గురి మరణించిరి.

76వ నిదర్శనము: బరాహీనే అహ్మదియ్య అల్లాహ్ తాలా నా గురించి ఈ విధముగా భవిష్యవాణి చేసెను. **అల్ ఖైతు అలైక మహబ్బతన్ మిన్ని వి ల తున్నఅ అలా అయిని** అనగా నేను ప్రజల హృదయాలలో నీ పట్ల ప్రేమను కల్గించెదను. మరియు నేను నా కన్నుల ముందు నిన్ను పెంచి పోషించుకొందును. ఈ భవిష్యవాణి నన్ను ఏ ఒక్కరు కూడ గుర్తించని కాలం నాటిది. ఆ తరువాత కొంత కాలానికి ఈ భవిష్యవాణి పూర్తి గావించబడింది. అంతేగాకా అల్లాహ్ తాలా కొన్ని వేల మంది హృదయాలలో నాపట్ల ప్రేమను కల్గింపజెసెను. కొందరు నా కోసం తన ప్రాణాలను కూడ అర్పించారు. మరి కొందరు నా కోసం వారి ఆర్థిక నష్టాలను కూడ భరించారు. మరి కొందరు నన్ను స్వీకరించడం వలన వారి వారి స్వగ్రామాల నుండి బహిష్కరించబడ్డారు. కష్టాలను అనుభవించారు, బాధలను భరించారు. కొన్ని వేల మంది తమ ప్రాణాలను కూడ లెక్క చేయకుండా నా అవసరాలను తీర్చుటకు సిద్ధముగా ఉండేవారు. తమ ధనమును ఈ దైవ కార్యములో వెచ్చించుటకు నాకు అప్పగించేవారు. వారి హృదయాలు నా అభిమానంతో నిండి ఉన్నాయని నేను గ్రహించాను. మరి కొందరిని ఒకవేళ మీరు నా కోసం మీ ధనమును, ప్రాణాలను అర్పించమని ఆదేశించినచో వారు ఏలాంటి సంకోచం లేకుండా వదులుటకు కూడ సిద్ధముగా ఉన్నారు. ఇంతటి స్వచ్ఛత, స్వాభిమానం గల వారిని నేను నా జమాఅత్‌లో చూసినచో నా హృదయం దేవుని సన్నిధిలో ఈ విధముగా కృతజ్ఞతలు తెల్పుచున్నది. ఓ నా సర్వ శక్తివంతుడైన అల్లాహ్! వాస్తవానికి ప్రతి అణువణుపై నీ ఆధిపత్యం గలదు. ఇంతటి అంధాకార కాలంలో నీవే వీరి హృదయాలను నావైపు మళ్ళించావు. పైగా వీరికి స్థిరత్వం కల్పించావు. నీ శక్తికి ఇదొక బ్రహ్మాండమైన నిదర్శనం.

**(హఖీఖతుల్ వహి, రూహానీ ఖజాయిన్ సంపుటి 22, పుట 238-240)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ఇస్లాం యొక్క శాంతియుత బోధనలను మీరు ప్రపంచానికి పరిచయం చేస్తున్నారు, కాని ముస్లింలలో అధికులు ఈ బోధనలను పరిచయం చేయడం లేదు, పైగా వారు మిమ్ములను ముసల్మానులుగానే స్వీకరించడం లేదు, వారిలో అధికులు మీకు ఇస్లాంకు ఎలాంటి సంబంధమే లేనట్లుగా మాట్లాడుతుంటారు, పైగా ఇతర ముస్లింలతో పోల్చి చూసినచో మీ సంఖ్య చాలా తక్కువగానే యున్నది. ఇలాంటి పరిస్థితులలో అహ్మదీయులనబడే మీరు ఇస్లాం బోధనలకు అనుగుణముగా నడుచుకుంటున్నామని ఏ విధముగా నిరూపించుకోగలరు అని నేడు పశ్చిమ దేశాలకు చెందిన ప్రెస్ & మీడియా మన జమాఅత్‌ను ప్రశ్నిస్తున్నది.

అందుకు మన సమాధానం ఎల్లప్పుడు ఒకే విధముగా ఉంటుంది. అదేమనగా మనము పరిచయం చేసే ఇస్లాం బోధనలను పవిత్ర ఖుర్ఆన్, ప్రవక్త ప్రవచనాలు (హదీసులు), ప్రవక్త గారి సాంప్రదాయం (సున్నత్) ప్రకారం నిరూపించి చూపగలము. అంతేగాని ఇతరులను ప్రభావితులను చేయడానికో లేదా ఇతరుల ఆరోపణలను ఖండించానే ఉద్దేశంతో ఇస్లాం బోధనలు తీవ్ర వాధాన్ని వ్యతిరేకిస్తున్నాయనే నోటి మాటలు మాట్లాడడం లేదు. పైగా నేటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని మా అభిమాతాన్ని మేము మార్చుకోలేదు. ఇస్లాం బోధనలు ఎల్లప్పుడు దేవుని హక్కులను, అతని దాసుల హక్కులను నెరవేర్చాలని బోధిస్తున్నట్లుగా మేము నిరూపించగలము.

మీరు ఇతర ముస్లింలను ఈ బోధనలకు అనుగుణముగా నడుచుకొనునట్లుగా ఏ విధముగా పరివర్తనం చేయుదరని ప్రశ్నించెవారికి మా సమాధానం ఏమిటనగా, నేడు గల కోట్లాది అహ్మదీయులలో ఇతర ముస్లిం వర్గాల నుండి వచ్చి చేరిన వారే అధికముగా ఉన్నారు. మా సందేశమును అర్థం చేసుకున్నవారు, ఇస్లాం స్వచ్ఛమైన బోధనల అవగాహన కల్గిన వారు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలం అవతరణ గూర్చి తెలుసుకున్న వారు, అంతేగాకా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలను, భవిష్యవాణులను అర్థం చేసుకున్నవారు వారు ముస్లింలే అయినా గాని లేక ఇతర ధర్మాలకు చెందిన వారే గాని వారు స్వచ్ఛంధముగా మాలో చేరిపోతున్నారు. ఇన్షా అల్లాహ్ ఒక రోజు ఈ అల్ప సంఖ్యాక వర్గమే తప్పకుండా అధిక సంఖ్యాక వర్గముగా లేక్కించబడును. ఇది అల్లాహ్ తాలా వాగ్ధానం. ఇందుకు మేము ప్రతి రోజు నిదర్శనములను చూస్తున్నాము.

మొత్తానికి అల్లాహ్ తాలా ప్రజలను ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధనల వైపు తీసుకవస్తున్నాడు. ఒక తప్పకుండా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్ వలనే ప్రపంచములో ఇస్లాం ధర్మము విజయం సాధించును. ఇన్షా అల్లాహ్. ఈ శుభముల నుండి శాశ్వత ఫలములు పొందుటకు ప్రతి ఒక్కరికి ప్రచారం చేయు భాగ్యమును అల్లాహ్ తాలా కల్పించు గాకా!. ప్రతి ఒక్కరు ఇటు వైపు శ్రద్ధను చూపించుదురు గాకా!. (ఆమీన్).

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 15 సెప్టెంబర్ 2017 (15 తబూఖ్ 1396 హి.షు) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

ఇస్లాం యొక్క శాంతియుత బోధనలను మీరు ప్రపంచానికి పరిచయం చేస్తున్నారు, కాని ముస్లింలలో అధికులు ఈ బోధనలను పరిచయం చేయడం లేదు, పైగా వారు మిమ్ములను ముసల్మానులుగానే స్వీకరించడం లేదు, వారిలో అధికులు మీకు ఇస్లాంకు ఎలాంటి సంబంధమే లేనట్లుగా మాట్లాడుతుంటారు, పైగా ఇతర ముస్లింలతో పోల్చి చూసినచో మీ సంఖ్య చాలా తక్కువగానే యున్నది. ఇలాంటి పరిస్థితులలో అహ్మదీయులనబడే మీరు ఇస్లాం బోధనలకు అనుగుణముగా నడుచుకుంటున్నామని ఏ విధముగా నిరూపించుకోగలరు అని నేడు పశ్చిమ దేశాలకు చెందిన ప్రెస్ & మీడియా మన జమాఅత్‌ను ప్రశ్నిస్తున్నది. కొన్ని రోజుల క్రితం నేను జర్మనిలో పర్యటిస్తున్న సమయంలో కూడ కొందరు నన్ను పై విధముగా ప్రశ్నించారు. అంతేగాకా ఒకవేళ మీరు పరిచయం చేసే బోధనలే స్వచ్ఛమైన ఇస్లాం బోధనలైనచో మిగిత ముస్లింలను ఆయా బోధనలకు అనుగుణముగా నడుచుకొనుటకు వారిని మీరు ఎలా ఒప్పించెదరని మరల ప్రశ్నిస్తుంటారు.

అందుకు మన సమాధానం ఎల్లప్పుడు ఒకే విధముగా ఉంటుంది. అదేమనగా మనము పరిచయం చేసే ఇస్లాం బోధనలను పవిత్ర ఖుర్ఆన్, ప్రవక్త ప్రవచనాలు (హదీసులు), ప్రవక్త గారి సాంప్రదాయం (సున్నత్) ప్రకారం నిరూపించి చూపగలము. అంతేగాని ఇతరులను ప్రభావితులను చేయడానికో లేదా ఇతరుల ఆరోపణలను ఖండించానే ఉద్దేశంతో ఇస్లాం బోధనలు తీవ్ర వాధాన్ని వ్యతిరేకిస్తున్నాయనే నోటి మాటలు మాట్లాడడం లేదు. పైగా నేటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని మా అభిమాతాన్ని మేము మార్చుకోలేదు. ఇస్లాం బోధనలు ఎల్లప్పుడు దేవుని హక్కులను, అతని దాసుల హక్కులను నెరవేర్చాలని బోధిస్తున్నట్లుగా మేము నిరూపించగలము.

ఈ బోధనలకు అనుకూలముగా ఇతర ముస్లింలను ఏ విధముగా మలిచెదరని అడిగిన ప్రశ్నకు సమాధానమేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం ముస్లింలు సన్మార్గంను కోల్పోయిన కాలంలో మసీహ్ మౌవూద్ అవతరించెదరు, వారే ముసల్మానులకు సంస్కరించెదరు. ఇతర ధర్మాలకు చెందిన ప్రజలకు కూడ వారే ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధనలను పరిచయం చేయుదురు. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి భవిష్యవాణి ఎంతో గొప్పగా పూర్తి అయినది. ఇలాంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు అల్లాహ్ తాలా మసీహ్ మౌవూద్, మహ్దియే మౌవూద్‌ను పంపెను. వారు అవతరించిన పిదప ఇస్లాం మరియు పవిత్ర ఖుర్ఆన్ యొక్క స్వచ్ఛమన బోధనల వాస్తవికతను గూర్చి వారే మాకు అవగాహన కల్పించిరి. అంతేగాకా ఇస్లాం ఆదేశించిన ప్రతి ఆదేశం యొక్క ఆంతర్యమును కూడ వారు మాకు విడమర్చి చెప్పిరి. కావున వారిని విశ్వసించినందున అహ్మదియ్య ముస్లిం అని నామకరణం చేయబడిన మేము వారి సూచన ప్రాయముగానే ఇస్లాం బోధనలను ముస్లింలకు మరియు ముస్లిమేతరులకు పరిచయం చేస్తున్నాము. ప్రచారం చేయడమే మా ప్రథమ కర్తవ్యం, ఇదే మా కీలకమైన బాధ్యత కూడ. ఈ బాధ్యతను రాభోవు కాలంలో కూడ ఈ విధముగానే నెరవేర్చెదము (ఇన్షా అల్లాహ్). దైవ సంస్థలు, ప్రవక్తల సమాజం కేవలం కొన్ని రోజులలోనే అభివృద్ది గాంచవు, త్వరగా వ్యాపించలేవు. అవి అంచలంచెలుగా అభివృద్ధి చెందును.

మీరు ఇతర ముస్లింలను ఈ బోధనలకు అనుగుణముగా నడుచుకొనునట్లుగా ఏ విధముగా పరివర్తనం చేయుదురని ప్రశ్నించెవారికి మా సమాధానం ఏమిటనగా, నేడు గల కోట్లాది అహ్మదీయులలో ఇతర ముస్లిం వర్గాల నుండి వచ్చి చేరిన వారే అధికముగా ఉన్నారు. మా సందేశమును అర్థం చేసుకున్నవారు, ఇస్లాం స్వచ్ఛమైన బోధనల అవగాహన కల్గిన వారు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలం అవతరణ గుర్చి తెలుసుకున్న వారు, అంతేగాకా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలను, భవిష్యవాణులను అర్థం చేసుకున్నవారు వారు ముస్లింలే అయినా గాని లేక ఇతర ధర్మాలకు చెందిన వారే గాని వారు స్వచ్ఛంధముగా మాలో చేరిపోతున్నారు. ఇన్షా అల్లాహ్ ఒక రోజు ఈ అల్ప సంఖ్యాక వర్గమే తప్పకుండా అధిక సంఖ్యాక వర్గముగా లెక్కించబడును. ఇది అల్లాహ్ తాలా వాగ్దానం. ఇందుకు మేము ప్రతి రోజు నిదర్శనములను చూస్తున్నాము.

ప్రతి సంవత్సరము లక్షల సంఖ్యలో జమాఅత్‌లో చేరుతున్న వారిలో అధికులు ఇతర ముస్లిం వర్గాలకు చెందిన వారే. మా వద్ద ప్రచార సాధనాలు తక్కువగా ఉన్నప్పటికి, ముబల్లిఘ్‌ల కొరత ఉన్నప్పటికి అల్లాహ్ తాలా కృపానుసారం అసాధారణమైన ఫలితాలు వెలువడుచున్నాయి. జమాఅత్‌లో చేరు అధిక సంఖ్యాకులకు స్వయముగా అల్లాహ్ తాలాయే మార్గదర్శనము చేయుచున్నాడు. కొన్ని వందల మందికి కేవలం స్వప్నముల ద్వారనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు వారి జమాఅత్‌ను గూర్చి తెలియడం జరిగింది. వారి (అ) సత్యత కూడ వారిపై నిరూపితమైనది. కొంత కాలం తరువాత వారికి వారి స్వప్నములు గుర్తుకొచ్చాయి. కొన్ని సందర్భాలలో బాల్యంలో చూసిన స్వప్నములు లేదా నిండు యవ్వనంలో చూసిన స్వప్నములు లేదా యవ్వన దశ దాటుచున్న సమయంలో చూసిన స్వప్నములు కొంత కాలం తరువాత ఏదో ఒక కారణముగా గుర్తుకు వస్తుంటాయి. ఆ తరువాత వారు ప్రేరేపితులై బైఅత్ చేసి అహ్మదియ్య ముస్లిం సమాజంలో చేరిపోతుంటారు. మరి కొందరికి జమాఅత్ పరిచయం అయిన పిదప వారు దైవాన్ని మార్గదర్శనం చేయమని వేడుకుంటారు. అలాంటి వారు అల్లాహ్ తాలా మార్గదర్శనం చేసిన పిదప జమాఅత్‌లో చేరిపోతుంటారు. మరి కొందరు మా ప్రచార సందేశాన్ని వింటారు. నేడు ఈ ప్రచార సందేశాన్ని అందించుటలో మా జమాఅత్ ముబల్లిఘ్‌లు, ముఅల్లిములు, ప్రచార కర్తలతో పాటు రేడియో స్టేషనులు, టెలివిజన్ చానల్స్ ముందున్నాయి. వీటి ద్వారా సందేశాన్ని ఆలకించిన వారి హృదయాలను అల్లాహ్ తాలా తెరుస్తున్నాడు. మరి కొందరు వ్యక్తులు జమాఅత్ వ్యతిరేకతను, వ్యతిరేకుల అనర్థాలను చూసి జమాఅత్‌లో చేరుతుంటారు. జమాఅత్‌లో చేరుటకు మరి కొందరికి అల్లాహ్ తాలా సంకేతములను కూడ చూపును.

అదే విధముగా అల్లాహ్ తాలా "నేను నీకు గౌరవమును కల్పించెదను, నీ గౌరవమును పెంచెదను" అని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో వాగ్దానం చేసెను. 1883వ సంవత్సరము నాటికి వారు ఎలాంటి జమాఅత్ వ్యవస్థను క్రమబద్ధీకరించలేదు, ఎలాంటి వాగ్దానములు చేయలేదు. ఆ కాలంలో వారిని చాలా తక్కువ మంది ప్రజలు గుర్తించెవారు. అయినా కూడ అట్టి కాలంలో అల్లాహ్ తాలా వారిని గూర్చి తన దైవ వాణిలో కతబల్లాహు ల అగ్లిబన్న అనా వ రసులి అని తెలుపెను. విజయం కేవలం నాది, నా సందేశహరునిదే నని అల్లాహ్ తాలా నిర్ణయించినాడు. ఆ కాలంలో వారు మసీహ్ మౌవూద్ నని కూడ ప్రకటన చేయలేదు. అయినా కూడ అల్లాహ్ తాలా మరల లా ముబద్దిల లికలిమాతిహి అని అనగా అతని (అల్లాహ్) నిర్ణయమును ఎవరు మార్చలేరని దైవ వాణి ద్వారా తెలియజేసెను. వారి జమాఅత్ అభివృద్ధి చెందునని, వ్యాపించునని తెలుపే దైవ వాణులు ఎన్నో గలవు. నేను నీకు అభివృద్ధిని కల్పించెదను, నీ అనుచర వర్గమును అధిక సంఖ్యాక వర్గీయులుగా మార్చెదను అని కూడ అల్లాహ్ తాలా తెలుపెను. ఒక వ్యక్తితో ప్రారంభమైన ఈ జమాఅత్ నేను నీ జమాఅత్‌ను అభివృద్ధి చేయుదుననే దేవుని వాగ్దానము మేరకు నేడు ప్రపంచ నలుమూలలలో వ్యాపించినది. ప్రతి రోజు అభివృద్ధి పథంలో ముందుకు సాగుచున్నది. ప్రతి రోజు క్రొత్త వారు ఈ జమాఅత్‌లో చేరుతూనే ఉన్నారు. అందుకు అల్లాహ్ తాలా ఏ విధముగా మార్గములను సుమగం చేస్తున్నాడు, ఏ విధముగా మార్గదర్శనం చేయుచున్నాడు అనే కొన్ని ఉదాహారణలను నేను మీ ముందు ఇపుడు ప్రస్తావించెదను.

స్వప్నాల ద్వారా అహ్మదియ్యత్‌ను స్వీకరించిన వారి కొన్ని ఉదాహారణలు ఇలా గలవు.

మన జమఅత్ ముబల్లిఘ్ గారు ఖాజాన్ నుండి ఇట్లు వ్రాసిరి: సంత్ సఫీలోఆయిఫ్ అనే ఒక మిత్రునితో ప్రచార సంభాషణలు కొనసాగినవి. వారితో ప్రశ్నోత్తరాలు జరుగుచుండేవి. కొంత కాలం తరువాత వారు బైఅత్ చేసిరి. తాను బైఅతం చేయుటకు ప్రేరేపితమైన విషయమును గూర్చి వారిట్లు తెల్పిరి: నేను సిరియా ప్రాంతములో ఉన్నట్లుగా అల్లాహ్ తాలా నాకు ఒక స్వప్నమును చూపెను. అక్కడ రెండు వర్గముల వారి మధ్య తగాదము జరుగుచుండగా అక్కడికి మూడవ వర్గం వారు కూడ వచ్చిరి. ఆ ఇరు వర్గీయుల వారికి మీరు పరస్పరం హతమార్చుకుంటూ ఒకరిపై మరొకరు దౌర్జన్యమునకు పాల్పడుచున్నారు. ఈ యుద్ధమునకు ముగింపు పలుకుచు పరస్పరం సంధి చేసుకొనుమని హితోపదేశం చేసెను. అందుకు ఆ మూడవ వర్గం వారు చేసిన హితోపదేశం వలన వారు యుద్ధమునకు స్వస్తి పలికి పరస్పరం ఆలింగనం చేసుకోనిరి. మరల ఆ రష్యన్ మిత్రుడు ఇలా తెలుపెను. వీరి ఇరువురి మధ్య సంధిని కుదిర్చిన ఆ మూడవ వర్గీయులు ఎవరని వారిలో ఒకరిని నేను ప్రశ్నించాను. అందుకు వీరు జమాఅత్ అహ్మదియ్యా వర్గంనకు చెందిన వారని సమాధానం వచ్చినది. మరల ఆ మిత్రుడు తన రెండవ స్వప్నంను గూర్చి ఈ విధముగా తెలుపెను. ఒక రోజు నల్లని మేఘాలు కమ్ముకున్నాయి. చల్లటి గాలి వీస్తున్నది. అహ్మదియ్యత్ యొక్క అభిమతమే సరైనది అనే ఒక సందేశంలో అందులో నుండి వినిపించినది. ఈ స్వప్నాల తరువాతయే నేను బైఅత్ చేశానని వారు తెల్పిరి.

ఫ్రాన్స్ నుండి ఒక మహిళ తాను అహ్మదియ్యత్‌ను స్వీకరించుటకు గల ప్రేరేపిత అంశంలను తెల్పుచూ ఇట్లు వ్రాసిరి. నా వంశీయులందరికి అహ్మదియ్య సందేశము అందినది. కావున వారు ప్రతి రోజు పలానా వ్యక్తి అల్లాహ్ తాలా స్వప్నముల ద్వారా మార్గదర్శనము చేసినందున వారు బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరినారు అని కుటుంబ సభ్యులందరు పరస్పరం చర్చించుకునే వారు. ఈ విషయాలన్నింటిని నేను శ్రద్ధగా ఆలకించేదానిని, కాని ఏనాడు నేను ఈ విషయంపై ఎలాంటి అభిప్రాయమును వ్యక్తపర్చలేదు. మరల వారిట్లు తెల్పిరి: అహ్మదియ్యత్ సత్యమైనదా? అసత్యమైనదా? నాకు తెలుపుము దేవుడా? అని నేను ఒక రోజు ప్రార్థించాను. తరువాత మూడు రాత్రులలో అల్లాహ్ తాలా వరసగా మూడు స్వప్నాలను చూపించెను. మొదటి రోజు స్వప్నంలో నేను ప్రళయ దినమును పోలిన వాతవరణమును చూసాను. అందరు ఉరుకులు పరుగులు తీస్తూ ఉన్నారు. కాని అహ్మదియ్యత్‌ను స్వీకరించిన నా సోదర సోదరీమణులు మాత్రం ఎలాంటి ఉరుకులు, పరుగులు లేకుండా ఎంతో ప్రశాంతతో, ఆనందముతో ఉన్నారు. పరిస్థితులు చాలా భయంకరముగా ఉన్నాయని నేను ఎంత అరిచిన, హెచ్చరించిన వారు ఏమి పట్టనట్లు ఉన్నారు. పైగా మేము జమాఅత్ అహ్మదియ్య సమావేశంలో పాల్గొనుటకు వెళ్ళాలి అని సమాధానం ఇవ్వసాగిరి. నేను స్వప్నంలో భయాందోళనల వలన వారిని హత్తుకున్నాను. రెండవ రోజు స్వప్నంలో అహ్మదియ్యత్‌ను స్వీకరించిన నా సోదరి నమాజ్ వేళ అయినది కావున నమాజ్ సల్పుము అని నాకు తెలుపసాగెను. మూడవ రోజు స్వప్నంలో నేను నా సోదర, సోదరీమణులతో కూర్చున్నాను. ఇంతలోనే అల్లాహ్ తాలా నా చేతిపై ఏదో వ్రాసినట్లుగా అనిపించినది. ఈ స్వప్నముల తరువాత నేను ఈ స్వప్నములు కేవలం జమాఅత్ సత్యతను తెలుపుటకే వచ్చాయని గ్రహించాను. ఆ తరువాత నేను బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించాను. ఈ విధముగా మా కుటుంబం మొత్తము జమాఅత్‌లో చేరినది.

ఆయిరికోస్ట్‌లోని ఒక గ్రామము షీయాలో సేవలందించు అనుగ్రహము పొందుచున్న అబ్దుల్ అజీజ్ తరావుడే గారిట్లు తెల్పిరి. వామారా తరావుడే అనే ఒక వృద్ధుడు ఒక రోజు వారి గ్రామానికి అరబ్బులు వచ్చినట్లు ఒక స్వప్నంను చూసెను. వారిని చూసిన కొందరు వీరు అసలైన అరబ్బులు కారని, వారి నుండి దూరము ఉండుమని ఆ స్వప్నంలోనే నన్ను హెచ్చరించసాగిరి. ఆ సందర్భములోనే ఒకవేళ నీవు దైవ అనుగ్రహమును పొంద దలచినచో నీవు వారినే అనుసరించుమని నాకు ఒక అలికిడి వినిపించినది. ఈ స్వప్నం వచ్చిన కొన్ని రోజుల తరువాత ఒక రోజు అనుకోకుండా అహ్మదియ్య జమాఅత్ ముబల్లిఘ్ గారు మా గ్రామమునకు వచ్చిరి. వారు అహ్మది ముబల్లిఘ్ అని కూడ వారికి తెలుసు. అందుకే వీరు ముస్లింలు కారని, వీరిని నమ్మరాదని మౌల్వీలు తీర్మాణించారని కొందరు అనుకోసాగిరి. ఈ సన్నివేశాన్ని చూస్తున్న ఆ వృద్ధునికి తాను చూసిన స్వప్నం గుర్తుకు వచ్చినది. ఫలితముగా కొన్ని రోజుల తరువాతయే వారు బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. ఆయువరి కోస్ట్ జల్సా సాలానాలో కూడ వీరు ఎంతో ఉత్సాహముగా పాల్గొనిరి.

కాంగో బ్రాజిల్ నుండి బషీర్ సాకిల గారిట్లు తెలిపిరి: 2014 వ సంవత్సరములో ఇక్కడి స్థానిక వార్షిక సభలో పాల్గొనే అవకాశం నాకు మొదటిసారిగా దక్కినది. హజ్రత్ ఇసా ఈసా అలైహిస్సలాం పరమపదించారని, వారు ఆకాశం నుండి సజీవంగా అవతరించే అవకాశమే లేదనే విషయమును మరియు ఒక

కాలంలో ముస్లింలు వివిధ వర్గాలలో చీలుపోవుదరని, ఆ కాలంలో ఇస్లాం కేవలం నామ మాత్రముగానే ఉండునని, అట్టి కాలంలో అల్లాహ్ తాలా మసీహ్ మౌవూద్‌ను అవతరింప జేయునని, వారి వర్గీయులే సన్మార్గంలో పయణించెదరు అనే విషయములను నేను ఇక్కడి నుండే తెలుసుకున్నాను. ఆ తరువాత నేను జమాఅత్ అహ్మదియ్య పుస్తకాలను లిటరేచర్‌ను చదవడం ప్రారంభించాను. ఫలితముగా అహ్మదియ్య జమాఅత్ యొక్క సత్యతను తెలుసుకునే అవకాశం నాకు లభించినది. ఈ సందర్భంలోనే ఒక రోజు నాకు ఒక వ్యక్తి అందమైన తెల్లటి, గులాబి రంగులు గల దుస్తువులను ఇచ్చుటను, మరొకసారి రమజాన్ మాసంలో నేనొక ఉన్నత శ్రేణి బస్సులో ప్రయాణం చేస్తున్నట్లు స్వప్నాలలో చూసాను. బస్సు ప్రయాణ సాధనమైనందున నేను అనుసరిస్తున్న మార్గము ఎంతో శ్రేష్టమైనది అనే ఒక నమ్మకం నాకు కల్గింది. కావున ఆ స్వప్నాల తరువాత నేను బైఅత్ చేసి అహ్మదియ్య జమాఅత్‌ను స్వీకరించాను.

ఖర్ఘిస్తాన్ జమాఅత్ నుండి ఒక నూతన అహ్మదీయుడు రామీలు గారు తాను అహ్మదియ్యత్‌ను స్వీకరించిన విషయమును తెల్పుచూ ఇట్లు వ్రాసిరి: నేను ఒక ముస్లిం కుటుంబములోనే జన్మించాను. కావున ఇస్లాం ధర్మమము నాకు క్రొత్తది కాదు. కాని ధార్మిక ఉద్దేశాలను గూర్చి నేను ఏనాడు పెద్దగా ఆలోచించలేదు. నేను పని చేయుచున్న ప్రాంతములో ఒక రోజు ఖర్ఘిస్తాన్ అధ్యక్షులతో నాకు పరిచయం ఏర్పడింది. వివిధ అంశాలపై ఇష్టాగోష్టిగా మాట్లాడుకునే వారము. అలా ధార్మిక విషయాలపై చర్చించుకున్న సమయంలో వారి ద్వారా ఇస్లాం ధర్మ విశిష్టతలను గూర్చిన ఎన్నో విషయాలు నాకు తెలిసినవి. అంతేగాకా నేటి కాలపు ముస్లింలు ఇస్లాం ధార్మిక సిద్ధాంతాలపై నడుచుకోవడం లేదనే విషయము కూడ నాకు అర్థమైనది. వారితో సంభాషించడం వలన నాలో తలెత్తిన ఎన్నో ప్రశ్నలకు సమాధానం కూడ లభించేది. ఆ సమాధానాలు పవిత్ర ఖుర్‌ఆన్, మరియు హదీసు గ్రంధాల ఆధారముగా, ప్రవక్త సల్లాల్లాహు అలైహి వసల్లం సంప్రదాయములు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశములు మరియు నా జుమా ప్రసంగాలతో కూడి ఉండేవి. కావున నేను ఆలోచించసాగాను. అంతేగాకా పవిత్ర ఖుర్‌ఆన్ పఠణమును కూడ నేను మొదటి సారిగా ప్రారంభించితిని. ఒక రోజు నేను బైఅత్ చేయాలని నిశ్చయించుకున్నాను. అదే రోజు రాత్రి నేను ఒక స్వప్నంను చూసాను. అందులో మా తండ్రి గారి మిత్రులు ఒకరు ఒకవైపు సూచిస్తూ నాతో ఇట్లనిరి, ఇక్కడ ఒక గుర్తు గలదు, కాని ఈ గుర్తును గూర్చి ఎవరికి చెప్పకుము. ఎందుకనగా ఉగ్రవాదులు వచ్చి ఈ గుర్తును నాశనం చేసెదరు. కావున నేను ఆ గుర్తును చూచుటకు అక్కడికి వెళ్ళితిని, అది ఒక పెద్ద తోట. ఆ తోటలో చీతకొక చిలుకల వలే కొందరు వ్యక్తులు విహరిస్తున్నారు. ఈ సన్నివేశంను చూసిన నేను అల్లాహ్ తాలా ఇంత పెద్ద చిహ్నమును ఎలా దాచి పెట్టగలము అని ఆలోచించ సాగితిని. ఆ స్వప్నంలోనే నేను ఒక పక్షి వలే ఎగురుతూ నా తండ్రి మిత్రుని ఇంటికి వెళుచున్నట్లు చూసాను. అక్కడ వారు నన్ను ఒక పక్షిగానే భావిస్తూ టీ త్రాగుచూ కూర్చుండిరి. కాని నేను వారిని చూస్తూ మూడు సార్లు అల్లాహ్ అక్బర్ అని పలికాను. అందుకు ఈ పక్షి ఎలా మాట్లాడుచున్నదని వారు ఆశ్చర్యమును వ్యక్తపర్చసాగిరి. అలా నేను ఆకాశం వైపు ఎగురుతూ ఉంటాను. ఆకాశం వైపు ఎగురుచున్నప్పుడు నేను పక్షి రూపం నుండి ఒక దేవ దూత రూపంలోకి మారుతాను. ఆ తరువాత నేను నేలపైకి చూడగా అందరు మరణించి ఉన్నారు, ఎవ్వరు కూడ సజీవంగా లేరు. ఆ తరువాత నేను ఆ స్వప్నంలోనే మా ఇంటి వైపు ఎగురుతూ వస్తూ, ఇంట్లోకి ప్రవేశిస్తాను. ఆ తరువాత నేను మేల్కొంటాను. ఈ స్వప్నం చూసిన తరువాత అల్లాహ్ తాలా నాకు ఆధ్యాత్మిక శక్తిని ఇచ్చాడని నేను గ్రహించాను. అందుకే వెంటనే బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించాను.

ఈజిపు నుండి అబ్దుల్ హాది గారిట్లు వ్రాసిరి: అహ్మదియ్యత్ గూర్చి తెలియని రోజులలోనే నేను ఒక స్వప్నమును చూశాను. ఒక నిర్మానుష్యమైన దారిలో గమ్యం తెలియని వైపు వెళ్ళుచున్నాను. ఇంతలోనే ఒక సత్పురుషుడు వచ్చి నన్ను ఆ దారి నుండి తప్పించి మరొక దారిలో నడిపించును. విచిత్రమేమనగా, కొంతచమైనా ప్రతిఘటించ కుండానే ఆ సత్పురుషుడు చూపిన దారిలో సంతోషంగా నడుస్తాను. ఇందుకు గల కారణం, ఎంతో సానుభూతితో వ్యవహరిస్తూ దురంతము నుండి నన్ను రక్షించి మంచి,మహా గొప్ప దారిలో అతడు నన్ను నడిపిసస్తున్నాడనే భావన అప్పుడు నాలో కల్గుతుంది. కొద్ది సమయం తరువాత ఒక ఎత్తైన ప్రదేశమునకు చేరి నా పాత దారిని చూస్తాను. అక్కడ ఒక దుర్జనుడు ప్రజలతో బలవంతముగా పనులు చేయుంచుట నాకు కనిపించును. ఆ సత్పురుషుడు నన్ను ఆదుకొని ఆ దారి నుండి తప్పించనిచో నేను కూడ మిగితా వారి వలే అదే హింసకు గురి అయ్యేవాడినని నేను ఊహించితిని. ఆ సత్పురుషుడు బహుశా మూసాఅలైహిస్సలాం కావచ్చునని స్వప్నంలో నేను భావించాను. చాలా కాలము తరువాత జమాఅత్‌తో పరిచయం ఏర్పడినది. నేనున్న దారి వినాశనము, విధ్వంసము వైపు వెళ్ళు తీసుకవెళు ృ దారి అని నాకు అర్థమైనది. ఆ దారి నుండి నన్ను కాపాడి నూతన దారిలో నన్ను నడిపించినది హజ్రత్ మసీహ్ మౌవూద్ గారేనని తరువాత తెలిసినది. ఆ నూతన దారియే అహ్మదియ్యత్ అనగా నిజమైన ఇస్లాం.

ఈ కొన్ని ఉదాహరణలను నేను మీ ముందు ప్రవేశపెట్టాను. కొందరు రష్యా ప్రభుత్వానికి చెందిన ఖాజాన్, ఖర్ఘిస్తాన్‌కు చెందిన వారు కాగా, మరి కొందరు యూరప్ కు చెందిన వారు గలరు. కొందరు పశ్చిమ ఆఫ్రికా ఖండమునకు చెందిన వారు కాగా, మరి కొందరు మధ్య ఆఫ్రికాకు చెందిన వారు. వివిధ జాతులకు చెందిన వారు, వివిధ భాషాలలో మాట్లాడుకునే వారు. అయినా కూడ అందరికి ఒకే రకమైన మార్గదర్శకం లభిస్తుంది. ఈ విధముగా వారికి మార్గదర్శకం చేయుచున్నారు? వాస్తవానికి అల్లాహ్ తాలాయే వారికి మార్గదర్శకం చేయుచున్నాడు. అతడే వారిని ఉద్ధేశించి నీ విశ్వసనీయ ప్రియుల వర్గమును పెంచుతానని కూడ తెలిపెను.

మరాకిష్ నుండి మరో అహ్మది మిత్రులు అలి షకూర్ గారు తమ బైఅత్ సంఘటనను గూర్చి తెల్పుచూ ఇట్లు వ్రాసిరి: అహ్మదియ్యత్ పరిచయమైన ప్రారంభ రోజులలో నేను క్రమం తప్పకుండా లిఖామ్ మఅల్ అరబ్ కార్యక్రమమును చూసేవాడిని. ఆ రోజులలోనే నేను ఒక స్వప్నం చూశాను. తెల్లటి పాకిస్తాన్ దుస్తువులు ధరించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబె రహ్మాహుల్లాహు గారు ఒక పర్వత శిఖరమునకు చేరుకొను దారిలో నడుస్తుండిరి. నేను కూడ హుజూర్ గారిని అనుసరిస్తూ పర్వత శిఖరమునకు చేరుకుంటుని. పర్వత శిఖరము వెనుక భాగం నుండి తేజోవంతమైన వెలుగు కనిపించసాగెను. ఆ వెలుగు నెమ్మది నెమ్మదిగా ఆకాశం మొత్తం వ్యాపించసాగెను. చూపరులకు ఉదయిస్తున్న సూర్యుని కాంతి వలే గోచరిస్తుండెను. నాలో భయం కల్గినందున నేను నెమ్మదిగా నడుస్తు ముందుకు వెళ్ళసాగితిని. నా భయాందోళనను గమనించి హుజూర్ గారు పదే పదే వెనుకకు తిరిగి చూడసాగిరి. వారి కాంతి వంతమైన ముఖమును చూడగా ఏదో తెలియని అద్భుత పరిస్థితి నెలకొన సాగెను. ఈ పర్వత శిఖరపు రెండవ వైపు నుండి ఏమి బహిర్గతమవుతుందో అనే భయం నన్ను అంటిపెట్టుకొని ఉన్నది. నా పరిస్థితిని, ఆందోళనను చూసి, హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబె రహ్మాహుల్లాహ్ చిరునవ్వు చిందిస్తూ, భయపడకుము, నా వెనుకాలే నడువుమని నాకు ధైర్యం చెప్పిరి. ఆ విధముగా నేను ఆ స్వప్నం తరువాత ఎలాంటి భయాందోళనలు లేకుండా క్రమం తప్పకుండా లిఖామ్ మఅల్ అరబ్ కార్యక్రమాన్ని తిలకించేవాడిని, చివరికి ఒక రోజు అహ్మదియ్యత్‌ను స్వీకరించే భాగ్యము కూడ లభించినది. అల్ హందేలిల్లాహ్. మరల వారిట్లు తెల్పిరి. నిజానికి నేను అహ్మదియ్యత్‌ను గూర్చి పూర్తిగా తెలుసుకున్న తరువాతనే బైఅత్ చేయాలని నిశ్చయించుకున్నాను. ఒకసారి ఎం.టి.ఏ ద్వారా ప్రసారమైన అంతర్జాతీయ బైఅత్ కార్యక్రమములో పాల్గొని బైఅత్ పదాలు కూడ ఉచ్ఛరించాను. కాని మనసు సంతృప్తి చెందలేదు. ఎందుకనగా బైఅత్ పదాలు ఆంగ్ల భాషలో ఉన్నందున వాటి అర్థం నాకు తెలవలేదు. ఇలాంటి బైఅత్ నాకు ఎలాంటి తృప్తిని అందించలేదు. నా దృష్టిలో బైఅత్ అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యతను స్వీకరిస్తూ, వారు రూపొందించిన నిబంధనలను

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

ఆచరణాత్మకముగా చూపుటకు ప్రయత్నిస్తూ ఉండడం. కావున నేను ఆ ప్రయత్నంలోనే ఉన్నాను. ఆ తరువాత జమాఅత్‌తో సంప్రదింపులు కొనసాగగా అల్లాహ్ తాలా కృపానుసారం నా శ్రీమతి కూడ బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించినది. ఇలా మేము ఇరువురం 2010 ప్రారంభములో బైఅత్ ఫారంను పూరించి హుజూర్ గారి సన్నిధికి పంపించాము.

దైవ మార్గములో ఖైదిగా ఉన్న మరోక మిత్రులు డా॥ ఏజాజ్ కరీం గారు అల్ జజీరా నుండి ఇట్లు వ్రాసిరి: ప్రస్థుతం వీరు అక్కడి ప్రాంతీయ జమాఅత్ కార్యనిర్వాహక కమిటి సభ్యులు, ప్రధాన కార్యదర్శిగా కూడ బాధ్యతలు చేపట్టుచున్నారు. మసకబారిన ఇస్లామీయ బోధన, పవిత్ర ఖుర్ఆన్ అసంపూర్ణ అనువాదాలతో నేను నిరాశకు గురైనాను. ఉలమాల విశ్లేషణలు విన్న తరువాత ఇది దైవ శాసనమేనా ? అనే సంకోచం నాలో కలుగేది. చివరికి ఒక రోజు ఉర్దన్ కు చెందిన ఒక అహ్మదీ మిత్రుని ద్వారా అహ్మదియ్య జమాఅత్‌ను గూర్చి, జమాఅత్ స్థాపకులు రచించిన గ్రంథములను గూర్చి తెలిసినది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి విశ్లేషణలు చదువుటకు ముందు రెండు రకాతుల నఫిల్ నమాజ్ చదువి ఓ అల్లాహ్! నాకు సన్మార్గంను చూపుము అని దుఆ చేసేవాడిని. నేను చదువుచున్న కొద్ది నా హృదయం తెరుచుకోసాగింది. ఆ రచనల ప్రభావం వలన నా శరీరం కంపించడం ప్రారంభించినది. అప్పుడు ఇది మానవుని రచనలు కావు, ఇవి తప్పకుండా దైవ వాణి ద్వారా అందిన విజ్ఞానమని గ్రహించాను. కాని బైఅత్ చేయుటకు ముందు ఇస్తాఖార చేయగా నేనొక స్వప్నంను చూసాను. నేను నా మిత్రులతో కలసి ఒక నగరం నుండి ప్రయాణిస్తున్నాము. ఒక వెలుగు మా వెంట వస్తున్నది. ఆ సమయంలోనే ఫోన్ మ్రోగడం జరిగింది. ఫోన్‌ను చూడగా అందులో హజ్రత్ ఇమాం మహ్దీ అలైహిస్సలాం గారి నెంబర్ వచ్చినది. వారికి తిరిగి పక్షన్ చేయాలనే ఆలోచన నా మదిలో కల్గింది. ఒకవేళ వారు ఫోన్ ఎత్తనిచో వారు సత్యవంతులు, అలా కానిచో వారు అసత్యవంతులని నేను నిశ్చయించుకున్నాను. ఎందుకో తెలియదు గాని ప్రవక్తలు ఫోన్‌కు సమాధానం ఇవ్వరు అనే ఆలోచన నాకు స్వప్నంలోనే కల్గింది. ఏది ఏమైనప్పటికి నేను ఫోన్ చేశాను. చాలా సమయం వరకు ఫోన్ మ్రోగుతూనే ఉన్నది కాని ఫోన్‌ను ఎవరు ఎత్తలేదు. ఆ తరువాత వారు ఎంతో వైభవమైన రూపంతో నా ముందు ప్రత్యక్షమైనారు. ఒకవేళ షైతాన్ ఎక్కడ మసీహ్ మౌవూద్ విషయంలో నన్ను తప్పు ద్రోవ పట్టించునో అనే భయంతో వెంటనే నేను పవిత్ర ఖుర్ఆన్ సూక్తిలోని అవూజ్ బిల్లాహి అనే సూక్తిని పఠించ సాగితిని. ఆ తరువాత భయంతో ఉల్కి పడి నిద్ర లేచాను. సమయం చూడగా ఫజర్ నమాజ్ సమయమైనది. ఆ తరువాత ఈ స్వప్నం సత్యమైనదనే నమ్మకం నాలో కల్గింది. చివరికి నేను బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించాను.

ప్రజలకు అల్లాహ్ తాలా ఏ విధముగా సంకేతాలను చూపుతున్నాడు, అవి ఏ విధముగా బైఅత్ చేయుటకు ప్రోత్సహిస్తున్నాయి అనే విషయాలను తెల్పుచు సెంగాల్ ముబల్లిఘ్ ఇంచార్జ్ గారు ఈ విధముగా వ్రాసిరి. సింగాల్‌లోని కాజమాన్ ప్రాంతములో గల మూడు గ్రామాలలో అహ్మదియ్య జమాఅత్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా ప్రాంతములో జమాఅత్ అభివృద్ధిని చూసి జమాఅత్ వ్యతిరేకులు, మౌల్వీలు మరియు ఆ ప్రాంత ముఖ్యాధికారి జమాఅత్‌కు వ్యతిరేకముగా దుఆ చేయాలని నిశ్చయించుకొనిరి. వారందరు ముసల్మానులు. పవిత్ర ఖుర్ఆన్ పఠణము చేస్తూ నేలపై చేతులతో కొట్టుచూ ఓ అల్లాహ్ జమాఅత్ అహ్మదియ్యను వారి ముబల్లిఘ్‌లను అంతమొందించుము అని దుఆ చేసేవారు. కాని వారు శపించిన కొన్ని రోజులకే విధి వక్రీకరించి వారి పెద్ద ఇమాంను పాము కాటు వేసినది. ఆ తరువాత ఆ ప్రాంత ఇమాంలు అందు ఏకమై ఓ అల్లాహ్ ఈ ఇమాంను కాపాడుము అని దుఆ చేయసాగిరి. కాని వారి పెద్ద ఇమాం గారు రక్తపు వాంతులు చేసుకొని మరణించెను. ఆ తరువాత కొన్ని రోజులకు ఆ శపించు కార్యక్రమములో పాల్గొన్న ముఖ్యాధికారిని కూడ పాము కాటు వేసింది. అతడిని కాపాడుకొనుటకు మౌల్వీలు అందరు కలసి దుఆలు చేసిరి. కాని ఎలాంటి ప్రయోజనం చేరకుండానే ఆ ముఖ్యాధికారి కూడ మరణించెను. ఈ దుర్ఘటనలను చూస్తున్న ప్రజలు భయాందోళనలకు గురి అయ్యారు. అహ్మదియ్యత్‌ను, వారి ముబల్లిఘ్‌లను శపించినందునే ఇలా జరుగుతుందని ఆ ప్రాంత ప్రజలు మాట్లాడుకోసాగారు. అయినా కూడ మౌల్వీలు ఈ వాస్తవాన్ని స్వీకరించకుండా ఇలా అల్లాహ్ తాలా చేయడం లేదు కొన్ని జిన్నాతులు ప్రజల ప్రాణాలను తీయుటకు పాములను వదిలినాయని ప్రచారం చేయసాగిరి. వారు ప్రచారం చేసిన కొన్ని రోజులకే వారి ఉప ముఖ్యాధికారి కూడ పాము కాటుకు బలి అయ్యి మరణించెను. వారి మరణం తరువాత ప్రజలు మన మౌల్వీల వద్దకు వచ్చారు. ఆ ప్రాంత ప్రజలు జమాఅత్‌ను మరియు మన మౌల్వీలను శపించిన విషయం మన మౌల్వీలకు తెలియదు. వచ్చిన ఆ ప్రాంత ప్రజలు జరిగిన సంఘటనలన్నింటిని ఒక్కొక్కటిగా విడమర్చి చెప్పిరి. ఆపై మమ్ము కాపాడమని వేడుకోసాగిరి. మేము పెట్టిన శాపం మమ్మే పట్టుకున్నది, కావున మీరే ఏదో ఒకటి చేసి మమ్ము కాపాడమని వేడుకోన సాగిరి. అందుకు మన ముబల్లిఘ్ ఇంచార్జ్ వారి గ్రామాలకు వెళ్ళి హజ్రత్ మసీహ్ మౌవూద్‌కు వ్యతిరేకముగా ఎవరు దుఆ చేసిన ఆ దుఆను అల్లాహ్ తాలా వారిపైనే త్రిప్పికొట్టును, జమాఅత్‌కు అభివృద్ధిని చేకూర్చును అని వారికి తెలియజేసిరి. ఈ విధముగా ఆ మూడు గ్రామాలలో గల 700లకు పైగా ముసల్మానులు అందరు బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి.

అప్పుడప్పుడు వ్యతిరేకులు కూడ సత్యాన్వేషకులకు మార్గము చూపుటలో దోహద పడుతుంటారు. ఆ ఇలాంటి ఒక సంఘటనను వివరిస్తూ బుకీనాఫాసూ ప్రాంతపు బోరోమౌ గ్రామానికి చెందిన మౌఅల్లిమ్ గారు ఇట్లు వ్రాసిరి: పూర జమాఅత్‌లో ఏర్పాటు చేసిన ఒక ప్రచార కార్యక్రమంలో వహాబి వర్గపు ఇమాం కుమారుడు కూడ పాల్గొనెను. ఆ ప్రచార కార్యక్రమంలో పి.ఎచ్.డి చదివిన అహ్మదియేతర మౌల్వీలు వారి వాదనలకు ఆధారాలు చూపించుటకు బదులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని దూషించసాగిరి. వారి ఈ దుష్ప్రవర్తన ఆ యువకుడిపై చాలా చెడు ప్రభావంను చూపెను. ఫలితముగా అతడు జమాఅత్ అహ్మదియ్యను గూర్చి పూర్తిగా అధ్యాయనం చేయుట ప్రారంభించెను. రేడియో ద్వారా ప్రసారమయ్యే ప్రచార కార్యక్రమాలను క్రమం తప్పకుండా వినేవాడు. ఒక రోజు ఆ యుడకుడు తన తండ్రిని జమాఅత్ అహ్మదియ్యను గూర్చి అడిగి తెలుసుకోగా అతని తండ్రి (వహాబి వర్గపు ఇమాం అయినందున) అహ్మదీయులు ముస్లింలు కాదని సమాధానం ఇచ్చెను. పైగా నీవు వారితో కలువకూడదని అతనిని హెచ్చరించెను. అయినా కూడ ఆ యువకుడు క్రమం తప్పకుండా రేడియోలో ప్రసారం చేయబడే ప్రచార కార్యక్రమాలను ఆలకించేవాడు. ఆ తరువాత ఆ యువకుడు జమాఅత్ అహ్మదియ్య మౌఅల్లిమ్‌తో సంప్రదింపులు జరిపి అహ్మదియ్యత్‌ను స్వీకరించెను. ఈ విషయం అతని తండ్రికి తెలియగానే


**Fazal Homeo Clinic**

*Dr.K.Mahboob Saheb* Cell: 9849243948

M.Sc.D.H.Sc,L.L.B.

**CONSULTANT HOMEOPATH**

**Cpecialist in the Treatment of Chronic Diseases, Kidney Stones, Fits, Mental Diseases.**

**20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI**


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

అతనిని దూషించుచూ తన ఇంటి నుండి వెళ్ళగొట్టెను. కొన్ని రోజుల తరువాత స్వయముగా ఆ యువకుని తల్లి అతనికి ఫోన్ చేసి నీవు ఇంటిని వీడి వెళ్ళిన రోజు నుండి ఇంట్లో ఎవరికి మనశ్శాంతి లేకుండా పోయింది. కావున నీవు ఇంటికి తిరిగి వచ్చి నీ తండ్రితో సయోధ్యను కుదుర్చుకొమ్మని సలహా ఇచ్చెను. తల్లి పిలుపు మేరకు ఆ యువకుడు ఇంటికి వెళ్ళగా తండ్రి గ్రామస్తులందరిని ప్రోగు చేసి ఇతడు నా కుమారుడు కాదు, ఇతడు మార్గభ్రష్టుడైనాడని ప్రచారం చేయసాగెను. ఆఫ్రీకా సాంప్రదాయం ప్రకారం తండ్రి కోపగించుకున్నచో చెడు జరుగుతుందని నమ్మకం గలదు. అందువలన ఆ నూతన అహ్మదీ యువకుడు ఈ విషయంలో ఆందోళన చెంద సాగెను. అతడు ప్రతి రోజు దుఆ చేయడం ప్రారంభించెను. చివరికి ఒక రోజు అతడు ఒక స్వప్నంను చూసెను. అందులో ఒక వ్యక్తి ఒకవేళ నీవు మోక్షమును పొందగోరినచో అహ్మదియ్యత్‌లో స్థిరముగా ఉండుమని సూచించెను. ఆ స్వప్నం ద్వారా ఆ యువకునికి మిక్కిలి విశ్వాసం పెరిగినది. ఆ తరువాత అతడు తన తండ్రితో నీవు నన్ను ఎంతగా దూషించిన నేను మాత్రం అహ్మదియ్యత్‌ను వీడను అని సమాధానం ఇచ్చెను. కావున అల్లాహ్ తాలా వేల దూరంలో ఉన్న వారి హృదయాలలో కూడ అహ్మదియ్య బీజం నాటినపుడు వారికి అహ్మదియ్యత్‌లో కొనసాగుటకు కావలసిన స్థిరత్వంను కూడ ప్రసాధిస్తాడు.

ఇస్లాం స్వచ్ఛమైన బోధనల ద్వారా అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అభిమానుల ఒక సమూహంను ఏర్పాటు చేసి వారి హృదయాలలో కూడ పరస్పరం ప్రేమాభిమానాలను ఏర్పరిచెను. కావున ఇలాంటి ఒక అభిమాన సంఘటనను గూర్చి తెల్పుచూ బేనిన్ పట్టణపు అధ్యక్షుల వారు ఇలా వ్రాసిరి: పొరాకు అనే ఒక ప్రాంతములో కాలే అనే ఒక గ్రామము ఉండేది. ఆ గ్రామము పొరాకు పట్టణం నుండి 114 కీలో మీటర్ల దూరంలో ఉంటుంది. ఈ గ్రామము పూర్తిగా అడివి ప్రాంతంలో గలదు. గత సంవత్సరము మేము ఈ అడవి ప్రాంతంలో, మట్టి దారిలో నడుస్తూ ఆ గ్రామమునకు చేరుకుంటిమి. గత సంవత్సరము ఈ గ్రామస్తులు కొందరు బైఅత్ కూడ చేసిరి. ఈ సంవత్సరము ఆ గ్రామములో చెట్ల నీడలో ఒక జల్సాను నిర్వహించాము. చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన మరి కొందరిని కూడ ఆ జల్సాలో పాల్గొనుటకు అహ్వానించితిమి. కేంధ్రియ బృంధం ఒకటి ఆ గ్రామానికి చేరడం వలన ఆ గ్రామస్తులు పెద్దగా నినాదాలు చేస్తూ ఎంతో ఆధారాభిమానాలతో ఆ బృంధంను సాధరముగా ఆహ్వానించిరి. వారి ప్రేమాభిమానాలను చూసిన పిదప మా ప్రయాణపు ఆలసత్వం అంతయు మాయమైపోయినది.

మరల వారు ఇట్లు వ్రాసిరి: అక్కడి మకారా జమాఅత్‌కు చెందిన ఒక నూతన అహ్మదీ అధ్యక్షుల వారు తమ అభిప్రాయమును తెల్పుచూ ఇట్లనిరి: ప్రజలారా! ఇది సన్మార్గము. ఇది మనకు ఒక నూతన జీవితమును ప్రసాధించినది. ఇదే అసలైన ఇస్లాం ధర్మము. ఇదే మనలో ప్రేమాభిమానాలను నెలకొల్పినది. అహ్మదియేతర మౌల్వీలు మన మధ్య చిచ్చులు పెడుతూ మన ప్రేమాభిమానాలను దూరం చేయుటకు ప్రయత్నించారు. కాని అహ్మదీయులు మాత్రం మనందరిని ఏకం చేశారు.

అదే విధముగా డోరో జమాఅత్ అధ్యక్షుల వారు కూడ తమ అభిప్రాయాన్ని తెల్పుచూ ఇట్లనిరి: అహ్మదియ్య జమాఅత్‌యే మనకు స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను నేర్పినది. మనం వార్షిక జల్సాలో పాల్గొనప్పుడు మనందరిని ఎలాంటి బేదాభిప్రాయాలు లేకుండా సమానంగా చూసింది. గ్రామస్తులను, నగర వాసులందరిని ఒకే చోట బస చేయించారు. తగాదలు లేవు, గొడవలు లేవు. అహ్మదియ్య జమాఅత్‌యే మనకు ధార్మిక విజ్ఞానాన్ని అందించినది. అల్లాహ్ అనుగ్రహించడం వలనే మనము నమాజ్‌లు చేయుచున్నాము. మరొక నూతన అహ్మదియ్య మిత్రుడు తన అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించెను. ఈ అడవి మనషులను విద్యావంతులను చేసిన అహ్మదియ్య జమాఅత్‌కు మనము మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకోవలెను. ఇక్కడ కుమారుడు తండ్రికి సలాంలు చేసేవారు కారు. కాని అహ్మదియ్యత్ వచ్చిన తరువాత ముఅల్లిమ్‌లు, ముబల్లిఘ్‌లు ఎంతగా క్రమశిక్షణను ఇచ్చారనగా నలువైపుల నుండి సలాం యొక్క శబ్ధాలను నేడు మనము ఆలకిస్తున్నాము.

ముస్లింల నుండి ముస్లిమేతరుల నుండి అహ్మదియ్యత్‌ను స్వీకరించిన సత్యాన్వేషకుల విశ్వాసాన్ని తరువాత కాలంలో అల్లాహ్ తాలా ఏ విధముగా పటిష్టం చేయుచున్నాడో తెలియజేయు కొన్ని సంఘటణలను కూడ నేను మీ ముందు ప్రస్తావించెదను.

సెరలేవియన్ అధ్యక్షుల వారు ఇలా వ్రాసిరి: బూ ప్రాంతములో గల సెలూ అనే గ్రామములో జమాఅత్‌ను గత సంవత్సరము ఏర్పాటు చేయడం జరిగింది. కాని ఆ సమయంలో అక్కడి ఇమాం బైఅత్ చేయకుండెను. కొన్ని నెలల తరువాత ఆ ఇమాం గారు అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తున్నాను అని తెలుపడం వలన కొందరు పోకిరి వెదవలు అక్కడికి చేరుకొని అలజడలు సృష్టించుటకు ప్రయత్నించిరి. అక్కడికి చేరుకున్న అ అల్లరి ముకాలు ఆ ఇమాంతో నీవు ఇమామత్ నిర్వహిస్తున్న మస్జిద్ మల్కియ వర్గానికి చెందినది, కావున నీవు అహ్మదియ్యత్‌నైన వీడుము లేదా మస్జిద్ ఇమామత్‌నైన వీడుమని పట్టుబట్టిరి. అందుకు ఆ ఇమాం గారు నేను చాలా కాలం పాటు అధ్యాయం చేసిన తరువాత అహ్మదియ్యత్‌ను స్వీకరించాను. అంతేగాకా నేను ఇమాంగా బాధ్యతలు చేపట్టు చున్నాను కావున ఈ విషయంలో నేనే మీ కన్న ఎక్కువ అర్ధం చేసుకోగలను. అందుకే నేను మీకు తెల్పునదేమగా అహ్మదియ్యత్‌యే నిజమైన ఇస్లాం ధర్మము. కావున నేను మీ మస్జిద్‌ను, మీ ఇమామత్‌ను మీకే అప్పగిస్తున్నాను తీసుకొనుము. అంతేగాని నేను అహ్మదియ్యత్‌ను వదిలి వేయనని సమాధానం ఇచ్చిరి.

ఇలాంటి ఇమాంలు, ఉలమాలు కూడ ఉన్నారు, వారికి అల్లాహ్ తాలా వాస్తవాన్ని గ్రహించే, అర్ధం చేసుకునే సామర్ధ్యాన్ని కూడ ఇచ్చాడు.

ఇందుకు పూర్తి వ్యతిరేకముగా పాకిస్తాన్ ఉలమాలు ఉన్నారు, కేవలం వారికి వారి ప్రయోజనాలు మాత్రమే కనిపిస్తాయి. వారి కడుపు తీపియే వారికి కనిపిస్తుంది.

బేనిన్ నుండి తోఫిఖ్ అనే ముఅల్లిమ్ గారు ఇట్లు వ్రాసిరి:. బామేసురో కరీం అనే మిత్రునికి క్రైస్తవ ధర్మము నుండి ఇస్లాంను స్వీకరించే భాగ్యము లభించినది. ఆ మిత్రడు తన గ్రామమైన హేటిలో ప్రచారం చేయుటకై జమాఅత్ వారిని అహ్వానిస్తూ ఒకవేళ ఈ గ్రామస్తులందరిలో ఏ ఒక్కరు కూడ అహ్మదియ్యత్‌ను స్వీకరించకున్నను లేదా నన్ను వ్యతిరేకించినను నేను అహ్మదియునిగానే ఉంటాను. అహ్మదియున్ని కూడ. నేను ఒంటరి గానే అహ్మదియ్య ప్రచారంను చేసెదను అని తెలుపెను. నూతనంగా అహ్మదియ్యత్‌ను స్వీకరించిన వారి ప్రచార ఉత్సాహం ఈ విధముగా కలదు. జన్మతా అహ్మదీయులకు ఇందులో గుణపాఠం గలదు. వారి గ్రామములో ప్రచారం చేయగా 20 మంది అహ్మదియ్యత్‌ను స్వీకరించే భాగ్యమును పొందినారు. కొంత కాలం తరువాత జామియా అహ్మదియ్య నైజీరియా నుండి ఒక విద్యార్థిని ఆ గ్రామమునకు శిక్షణ తరగతులకు పంపగా మరో వంద మంది అహ్మదియ్యత్‌ను స్వీకరించెను. అహ్మదియ్య జమాఅత్ పెరుగుచున్నందున అక్కడి ఇమాం మస్జిద్ అహ్మదియులను వ్యతిరేకించడం ప్రారంభించెను. ప్రతి రోజు ఉదయం జమాఅత్‌కు వ్యతిరేకముగా ప్రసంగాలు ఇవ్వడం ప్రారంభించెను. అయినా కూడ అహ్మదీయులు స్థిరముగానే ఉండిరి. ఆ గ్రామానికి చెందిన మొదటి అహ్మదియుడు బామేసూర కరీం గారు జమాఅత్ మస్జిద్‌కు స్థలం దొరకే అంత వరకు నా గృహంలోనే నమాజ్‌లు సల్పుండని తన గృహములో కొంత భాగాన్ని మస్జిద్ కోసం కేటాయించెను. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అహ్మదీయులు అక్కడ జుమా నమాజ్‌తో పాటు పర్వదినపు నమాజ్‌లు కూడ సల్పిరి. ప్రతి రోజు అహ్మదీయుల సంఖ్యా పేరగడం చూసిన ఆ గ్రామ మస్జిద్ ఇమాం బామేసూర కరీం







గారి ఇంటికి వెళ్ళి నీవు అవిశ్వాసుడవని ఆరోపణలు చేయడం ప్రారంభించెను. అందుకు కరీం గారు నేను క్రైస్తవుడిగా ఉన్నంత కాలం మీలో ఎవరు కూడ నాకు ఇస్లాం ధర్మ సందేశాన్ని ఇవ్వలేదు. కాని నేను ఇప్పుడు జమాఅత్ అహ్మదియ్య వలన అహ్మదియ్య ముస్లింగా మారినందుకు నీవు నన్ను అవిశ్వాసుడవని నిందిస్తున్నావు. నేను అహ్మదియున్ని, అహ్మదియునిగానే మరణించెదను. ఫలితముగా అ ఇమాం అక్కడి నుండి సిగ్గుతో వెళ్ళవలసి వచ్చింది. అల్లాహ్ తాలా కృపాను సారం కరీం గారు ఎంతో ఉత్సాహం గల, అనుభవం గల ప్రచార కర్తగా సేవలందిస్తున్నారు. వారికి ప్రచారం చేయడం మంటే ఎంతో ఆసక్తి. అక్కడి మస్జిద్ ఇమాం వ్యతిరేకిస్తున్నా కూడ ఎంతో ఓర్పుతో ఉత్సాహంతో ప్రచారం చేస్తున్నారు. నూతన బైఅత్‌లకు కారకులవుచున్నారు.

బుకీనా ఫాసూ ప్రాంతపు ముఅల్లిమ్ కౌనాతే అబ్దుల్ హయ్ గారిట్లు వ్రాసిరి: దయాలు ఇబ్రాహీం అనే వ్యక్తి ఇలా తెలుపెను. అతడు ముసల్మానుడైనను అధికముగా మద్యం సేవించేవాడు, ప్రజలు అతనిని పిచ్చి వాడని భావించేవారు. ఎవరు కూడ అతని వద్దకు వెళ్ళేవారు కాదు. ఒక రోజు అతడు అనారోగ్యమునకు గురి అయ్యెను. కాని అతనిని పరామర్శించుటకు ఎవరు వెళ్ళలేదు. ఆ తరువాత అతడు అహ్మదియ్య రేడియి వినడం ప్రారంభించెను. అల్లాహ్ తాలా అతనికి సన్మార్గమును ప్రసాధించెను. ఫలితముగా అతడు జమాఅత్ అహ్మదియ్యను స్వీకరించెను, మధ్యపానంను పూర్తిగా విడిచిపెట్టెను. కాని కొంత కాలానికి మరల అతడు అనారోగ్యమునకు గురి అయ్యెను. ఈ సారి ఎంతగా అతడు తాను జీవిత చివరి క్షణాల వరకు చేరుకున్నాను అనే విధముగా అనారోగ్యమునకు గురి అయ్యెను. అందుకని వారు దుఆ చేసుకొనిరి. ఓ అల్లాహ్! నేను విశ్వసించిన వ్యక్తియే ఇమాం మహ్దీ అయినచో నాకు దీర్ఘాయుష్షును ప్రసాధించును. అతని దుఆను అల్లాహ్ తాలా ఆలకించెను. కేవలం అల్లాహ్ తాలా అతని దుఆను స్వీకరించడమే గాకుండా అతడు జల్సాలో పాల్గొనునంత ఆయురారోగ్యములను ప్రసాధించెను. ఇదంతయు హజ్రత్ ఇమాం మహ్దీ అలైహిస్సలాంను విశ్వసించడం వలనే సాధ్యమైనదని అతడే స్వయముగా ప్రచారం చేసుకునే వాడు. అతడు నేటికి జీవించి ఉండడానికి కారణం కూడ కేవలం అతడు సత్యంను స్వీకరించడం వలనేనని అతడి అభిప్రాయం.

అయివరి కోస్ట్‌కు చెందిన దామిల్ గారు అనే ఒక మిత్రుని అహ్మదియయత్ స్వీకరించు సంఘటన ఈ విధముగా గలదు. వారిట్లు తెల్పిరి: నేను విగ్రహారాధన చేసేవాడిని. ఒక రోజు నేను ఒక స్వప్నంను చేశాను, ఒక వృద్ధురాలు నాకు ఒక చెంబు మరియు జానిమాత్‌ను ఇస్తూ నమాజ్ సల్పుమని సూచిస్తుంది. నాకు ఆ స్వప్నం అర్థం కాలేదు. ఆ స్వప్నం యొక్క అర్థం తెలుసుకోవడం కోసం నేను ముసల్మాను పండితుడి వద్దకు వెళ్ళాను. అతడు నాకు నీవు నమాజ్ సల్పుము అని నచ్చజెప్పెను. ఫలితముగా నేను అహ్మదియేతరుల మస్జిద్‌లో నమాజ్ సల్పుట ప్రారంభించింతిని. అయినా కూడ నా దృష్టి అంతయు విగ్రహారాధన వైపే వెళు ్ళచుండెను. కొన్ని రోజుల తరువాత నేను మళ్ళి అదే స్వప్నంను మరల చూశాను. ఆ వృద్ధురాలు మరల నన్ను నమాజ్ సల్పుమని ఆదేశిస్తున్నది. నేను నమాజ్ సల్పుచున్నాను, అలాంటప్పుడు ఈ స్వప్నంనకు అర్థం ఏమిటని నేను ఆలోచించ సాగితిని. ఆ తరువాత నేను నా అహ్మది సోదరుని వద్దకు వెళ్ళి నా స్వపనంను గూర్చి పూర్తిగా వివరించి తెల్పినాను. అందుకు నా సోదరుడు ఈ స్వప్నం యొక్క అర్థం నీవు అహ్మదియ్యత్‌ను స్వీకరించాలని తెలుపెను. వారి సూచన మేరకునేను అహ్మదియ్య ముబల్లిఘ్‌తో సంప్రదింపులు జరిపాను. జమాఅత్‌ను గూర్చి తెలుసుకున్నాను. ఆ తరువాత బైఅత్ చేశాను. బైఅత్ చేయుటకు ముందు కూడ నేను నమాజ్‌లు సల్పేవాడిని, కాని నా మనస్సు విగ్రహారాధనల వైపు మళ్ళిపోయేది. కాని అహ్మదియ్యత్ స్వీకరించిన పిదప ఆ శుభముల వలన నాలో విగ్రహారాధన ఆలోచనలే కలుగ లేదు. అహ్మదియ్యత్‌ను స్వీకరించిన పిదపయే నాకు నిజమైన నమాజ్ మాధుర్యం లభించ సాగింది. అసలైన దేవుని గూర్చి తెలిసింది. అహ్మదియ్యత్ శుభముల వలనే నేను నిజమైన దేవున్ని పొందాను. నూతన అహ్మదీయుల ఈ విశ్వాస భరిత సంఘటనలు జన్మాత అహ్మదీయులకు కనువిప్పు కలుగజేయునవి కావలెను.

ఖాజాన్ నుండి మన ముబల్లిఘ్ గారు ఈ విధముగా వ్రాసిరి: ఖాజాన్ జమాఅత్‌లో ఫరీద్ ఇబ్రహీం గారి దుకాణంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చిత్ర పటమును తగిలించి ఆ పటము క్రింద వీరే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అని, వీరి కోసమే ఎంత కాలం నుండి ఎదురు చూడబడుతున్నది , కావున వీరు అవతరించబడినారని రష్యన్ భాషలో వ్రాసిరి. పైగా జమాఅత్ వెబ్‌సైట్‌ల చిరునామలను కూడ వ్రాసిరి. వారి దుకాణం పట్టణపు ముఖ్య రహదారిపై గలదు. సుమారుగా ప్రతి రోజు వారి దుకాణం ముందు నుండి 10 వేల మంది జనం ప్రయాణిస్తుంటారు. ఈ చిత్ర పటమును ద్వారా ప్రజలతో సంప్రదింపులు కొనసాగుచున్నాయి, కొందరు ప్రచార విషయాలను కూడ అడిగి తెలుసుకుంటున్నారు. ఈ విధముగా ప్రచార మార్గాలు కూడ తెరుచుకుంటున్నాయి. కొన్ని రోజుల క్రితం పాకిస్తాన్‌కు చెందిన ఒక అహ్మది మిత్రుడు వ్యాపార నిమిత్తం ఆ నగరమునకు చేరుకొనెను. బహుశా ఈ పట్టణమే కావచ్చును. వారు అక్కడి నుండి ఒక దుకాణం ముందు పెద్దగా తగిలించిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి చిత్రపటముపు చిత్రమును నాకు పంపుచూ ఇట్లు వ్రాసెను. నేను ఆ చిత్ర పటము వద్దనే నిలబడి యున్నాను. ఇంతలోనే పాకిస్తాన్ కు చెందిన ఇద్దరు అహ్మదీయేతర మౌల్వీలు అక్కడి నుండి నడుచుకుంటు వెళ్ళుచూ వారిలో ఒకరు చిత్రపటమును చూస్తూ ఇది ఖాదియాన్‌కు చెందిన మిర్జా గారి చిత్ర పటము వలె ఉన్నది కదా? అని రెండవ వ్యక్తిని ప్రశ్నించెను. ఆ దుకాణం వద్ద నిలబడి ఉన్న ఒక మహిళ వారి ఈ మాటను వినగానే ఒక్కసారిగా ఈ చిత్ర పటములో ఉన్న వారు ఇమాం మహ్దీ అలైహిస్సలాం గారు, వీరు అవతరించారు అని వారికి సమాధానం ఇవ్వగా వారు నిశబ్ధముగా అక్కడి నుండి వెళ్ళిపోయిరి. అనగా ఈ విధముగా కూడ ప్రచార మార్గాలు తెరుచుకుంటాయి.

బూకీనా ఫాసూకు చెందిన అమీరు గారు ఈ విధముగా వ్రాసిరి: పారే ఇద్రీస్ అనే మన నూతన అహ్మది మిత్రుడు ఈ విధముగా తెలుపెను. నేను బైఅత్ చేసిన పిదప ఒక రోజు ఒక స్వప్నంను చూశాను. గతంలో నేనున్న చోటంతయు అంధాకారముగా మారినది. నేను ప్రస్థుతం ఉన్న ప్రాంతము మాత్రమే వెలుగుతో నిండి ఉన్నది. అంతలోనే నాకు మేలుకువ వచ్చినది. వీరు అహ్మదియ్య జమాఅత్ స్వీకరించక ముందు వహాబి వర్గమును అనుసరించేవారు. ఈ స్వప్నం చూసిన తరువాత వీరు తమ మిత్రులకు ఒకవేళ మీరు నిజముగా దైవానుగ్రహమును పొందాలని ఆశించుచున్నచో అది కేవలం జమాఅత్ అహ్మదియ్య ద్వారానే పొందగలరని , ఎందుకనగా వారికి ఒక ఖలీఫా ఉన్నాడు, ఖలీఫా ద్వారానే మనము దైవానుగ్రహమును పొంద గలమని తెలియజేసిరి. అల్లాహ్ తాలా కృపానుసారం పారే గారు ప్రచార కార్యకర్తగా తమ బాధ్యతలను ఎంతో ఉత్సాహంగా నెరవేర్చుతున్నారు. అనేకులకు అహ్మదియ్య సందేశమును అందిస్తున్నారు.

మొత్తానికి అల్లాహ్ తాలా ప్రజలను ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధనల వైపు తీసుకవస్తున్నాడు. ఒక తప్పకుండా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్ వలనే ప్రపంచములో ఇస్లాం ధర్మము విజయం సాధించును. ఇన్షా అల్లాహ్. ఈ శుభముల నుండి శాశ్వత ఫలములు పొందుటకు ప్రతి ఒక్కరికి ప్రచారం చేయు భాగ్యమును అల్లాహ్ తాలా కల్పించు గాకా!. ప్రతి ఒక్కరు ఇటు వైపు శ్రద్ధను చూపించుదురు గాకా!. (ఆమీన్).

## యుగ పురుషుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశము

కేవలం మాటల ద్వారనే కాకుండా ఆచరించి చూపగల వారి అవసరమే మాకు గలదు.......... ఇస్లాం ప్రచార నిమిత్తం ఇట్టి స్వభావం గల వారి పర్యటనలే శ్రేయస్కారం, కాని ఈ మార్గంలో తమ జీవితాలను అర్పించగల ఇట్టి యోగ్యులు ఎలా చేజిక్కగలరు, ఇస్లాంను వ్యాపింపజేయుట కొరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు కూడ సుదూర ప్రాంతాల పర్యటనలకు వెళ్ళేవారు, నేడు చైనా దేశంలో నున్న కోట్లాది ముసల్మానులను గమనించి నట్లయితే ఆ దేశంనకు కూడ ప్రవక్త గారి అనుచరులు చేరుకున్నట్లు తెలుస్తుంది.

నేడు కూడ ఆ విధముగానే ఇరవై లేదా ముప్పై మంది వివిధ సుదూర దేశాలకు వెళ్ళినట్లయితే ప్రపంచంలో ఇస్లాం ప్రచారంను అతి తొందరగా వ్యాపింప జేయగలము, కాని ఎప్పటి వరకయితే మా ఆశయంతో తృప్తి చెందు వ్యక్తులు తారసపడరో అప్పటి వరకు మేము వారికి పూర్తి అధికారములు ఇవ్వలేము, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు ఎంతటి శ్రమజీవులు, తృప్తి గల వారనగా కొన్ని సంధర్బాలలో కేవలం చెట్ల ఆకులనే భుజించి ఆకలి తీర్చుకొనేవారు......

కావునా జమాఅత్ సేవ దృకృథంతో ఒకవేళ ఇట్టి ప్రావీణ్యం మరియు అర్హతలు గల వ్యక్తులు ముందుకు వచ్చి వారు కేవలం ఈ జమాఅత్‌ను గూర్చి ఇతరులకు తెలియ జేసిన కూడ చాలా లాభము చేకూరుతుందనే నమ్మకము ఏర్పడగలదు. **(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 241-242)**

# జుమా ప్రసంగము

ప్రపంచములో రకాల రకాల సమావేశములు జరుగుతుంటాయి. లేదా ఒక్కొక సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి ఒక్కొక లక్ష్యం ఉంటుంది. కొన్ని సమావేశాలు సలహాలు అభిప్రాయాలు సేకరించడం కోసం నిర్వహిస్తుంటారు, అవి కూడ ప్రాపంచిక ప్రయోజనాలను దృష్టి యందుంచుకొని నిర్వహించబడుతాయి. అవి ప్రభుత్వంను కొనసాగించుటకు కావలసిన అభిప్రాయాలే కావచ్చును లేదా రాజకీయముగా ఎదుగుటకు కావలసి అభిప్రాయాలను సేకరించుటకై కావచ్చును లేదా తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకొనుటకై అభిప్రాయాలను సేకరించవచ్చును. లేదా క్రీడలకు సంబంధించిన విషయాలకై ఈ సమావేశాలను ఏర్పాటు చేయవచ్చును. అందుకొసం కమిటీలను కూడ వేస్తుంటారు. విహారయాత్రలకు కావలసిన కార్యక్రమాలను నిర్వహించడానికి కూడ ప్రజలు సమావేశ మవుతుంటారు. ఆలోచనలు చేస్తారు. లేదా విజ్ఞాన పరమైన కార్యక్రమాలను నిర్వహించడానికి కూడ సమావేశాలను ఏర్పాటు చేస్తారు.

వాస్తవము ఏమనగా ముసల్మానులుగా గుర్తింపు పొంది, ప్రాపంచిక ప్రయోజనాల వెనుక పరుగెత్తడం, ప్రపంచ సాధనయే తమ లక్ష్యముగా భావించడం బహిర్గతం చేయునదేమనగా ముసల్మానులకు దేవుని ఉనికిపై విశ్వాసము, నమ్మకము పోయినది. అలా కాకుండా అల్లాహ్ తఆలా ఉనికిపై కొంచమైనా విశ్వాసము, నమ్మకమున్నచో ముస్లిం రాజకీయ నాయకుల స్థితి ఇట్లుండేది కాదు. ఏది ఏమైనా కూడ నేటి కాలంలో మనపై కూడ కొన్ని బాధ్యతలు గలవు. అవి ఏమిటనగా పై ఆలోచనల నుండి మనలను మనము రక్షించుకుంటూ, తమలో దైవభీతిని, నిష్టాపరతను పెంచుకుంటు, మనకు పరిచయం ఉన్న మన ప్రాంత, మన వీదిలో ఉన్న అహ్మదేయతరులందరికి తమ సామర్థ్యం మేరకు మీరు నడుస్తున్న విధానం వలన కేవలం మీరు ముస్లిమేతర శక్తులకు పూర్తిగా బానిసలుగా మారడమే గాకుండా దేవుని శిక్షకు కూడ కారకులగుదురని, పైగా ఏ ప్రాపంచిక స్థోమత కోసం మీరు ప్రయత్నిస్తున్నారో అది కూడ మీ చేయి జారిపోవునని విడమర్చి చెప్పవలెను. ఎందుకనగా మీరు ఏనాడో ధార్మికతను వదిలివేశారు.

మా విధానం ఏమిటనగా ఒకవేళ మాట్లాడ దలచుకున్నచో పూర్తిగా మాట్లాడుము, లేనిచో మౌనంను పాటించుము. ఏదేని సమావేశములో అల్లాహ్, అతని ప్రవక్తను అపహాస్యమునకు గురిచేయుచున్నచో అక్కడి నుండి వెళ్లిపొమ్ము. ఫలితముగా మీరు వారిలో పరిగణింపబడరు, లేదా చెడకు స్పష్టముగా సమాధానమివ్వగలరు. ప్రతి విశ్వాసి ఈ విధానమునే పాటించాలి. రెండే రెండు విషయాలు, ఒకటి సమాధానం ఇవ్వుము లేదా అక్కడి నుండి వెళ్ళిపొమ్ము. అంతేగాని అక్కడే కూర్చొని వారి మాటలలో మాటలు కల్పుచూ ఉండడం, మరియు ఇతరులకు వినిపించని విధముగా సమాధానం ఇవ్వడం ధాంబిక మనబడును.

దుష్ట సమావేశముల నుండి మనము సదా తప్పించుకొనుటకు, తెలియక పాల్గొనినను వాటి చెడు ప్రభావముల నుండి సరక్షితముగా యుండుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! సదా పవిత్ర సమావేశములను వెతుకుచు వాటిలో కూర్చొనువారమగుదుము గాక! ఆ సమావేశముల పవిత్రత, అల్లాహ్ తఆలా శుభము నుండి లబ్ది పొందునట్లుగా చేయుగాక! ఎల్లప్పుడు షైతాన్ దాడి నుండి రక్షించుగాక!. మనతో కరుణ, క్షమించు గుణముతో వ్యవహరించుగాక! సదా జమాఅత్, ఖిలాఫత్ వ్యవస్థతో జోడించియుంచుగాక! ప్రతి మోసగాని మోసముతో రక్షించుగాక! (ఆమీన్)

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 22 సెప్టెంబర్ 2017 (22 తబూఖ్ 1396 హి.ష) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

ప్రపంచములో రకాల రకాల సమావేశములు జరుగుతుంటాయి. లేదా ఒక్కొక సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి ఒక్కొక లక్ష్యం ఉంటుంది. కొన్ని సమావేశాలు సలహాలు అభిప్రాయాలు సేకరించడం కోసం నిర్వహిస్తుంటారు, అవి కూడ ప్రాపంచిక ప్రయోజనాలను దృష్టి యందుంచుకొని నిర్వహించబడుతాయి. అవి ప్రభుత్వంను కొనసాగించుటకు కావలసిన అభిప్రాయాలే కావచ్చును లేదా రాజకీయముగా ఎదుగుటకు కావలసి అభిప్రాయాలను సేకరించుటకై కావచ్చును లేదా తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకొనుటకై అభిప్రాయాలను సేకరించవచ్చును. లేదా క్రీడలకు సంబంధించిన విషయాలకై ఈ సమావేశాలను ఏర్పాటు చేయవచ్చును. అందుకొసం కమిటీలను కూడ వేస్తుంటారు. విహారయాత్రలకు కావలసిన కార్యక్రమాలను నిర్వహించడానికి కూడ ప్రజలు సమావేశ మవుతుంటారు. ఆలోచనలు చేస్తారు. లేదా విజ్ఞాన పరమైన కార్యక్రమాలను నిర్వహించడానికి కూడ సమావేశాలను ఏర్పాటు చేస్తారు. అన్ని రకాల సమావేశములు, కమిటీలు, కలిసి కేవలం ప్రాపంచిక కార్యముల కొరకు సమావేశ మవుతుంటాయి. ఇటువంటి సమావేశములు అల్లాహ్ కొరకు లేదా అల్లాహ్ తఆలా ప్రీతి కొరకు లేదా అల్లాహ్ తఆలా సామీప్యము పొందుటకై సమావేశం కావు. ఒకవేళ ప్రజల శ్రేయస్సు కొరకు ఏదేని సమావేశము నిర్వహించబడి కొన్ని విషయములు ఆలోచించబడినను దానికి వెనుక కూడ కేవలం ప్రాపంచిక ఉద్దేశములే ఉండును. దేవుని ప్రీతి ఉద్దేశ్యమై ఏ మాత్రం ఉండదు. కాని ధార్మిక ఉద్దేశముల కొరకు కూడ కొన్ని సమావేశములు నిర్వహించబడును. అల్లాహ్ నామమును సుత్తించుటకు కూడ సమావేశాలను నిర్వహిస్తారు. మానవులను అల్లాహ్ తఆలా సన్నిధికి చేర్చుటకు తగిన ప్రణాళికలను రూపొందించుటకు ఈ సమావేశములు జరుగును. లేదా మానవుల ఆధ్యాత్మికను పెంపొందించుటకు ఈ సమావేశాలు నిర్వహించబడును. ఇలాంటి సమావేశాలలో పాల్గొనువారు కేవలం అల్లాహ్ తఆలా ప్రీతి పొందుటకు మాత్రమే అందులో పాల్గొందురు. మొత్తానికి ఇలాంటి సమావేశాల ముఖ్యోద్దేశము కేవలం మనము ఏ పని చేసిన, ఏ ప్రణాళిక రూపొందించిన, సంస్థలు తలపెట్టు కార్యక్రమాలన్నియు కేవలం అల్లాహ్ ప్రీతిని పొందుటకై ఉండును. వాటిలో అన్ని రకాల చెడుల నుండి దూరముండడం జరుగుతుంది. ఇటువంటి సమావేశములను దేవుడు ఇష్టపడును. ఈ సమావేశముల ఫలితములు ఇహలోకములో కూడ బహిర్గతమగును. ఈ సమావేశములలో పాల్గొనువారిని అల్లాహ్ తఆలా పరలోకములో కూడ కరుణించును.

గృహములో లేదా బయట సమావేశము నిర్వహించినపుడు మేము అల్లాహ్ తఆలా ప్రీతిని పొందాలి, తమ ఆధ్యాత్మికతను ఎలా చక్కదిద్దుకోవాలి, ఎలా మెరుగుపరచుకోవాలి, తమతో పాటు తోటి విశ్వాసుల స్థితిని ఎలా

మెరుగుపరచాలి అని ప్రతి విశ్వాసి ప్రయత్నించవలెను. ఒక విశ్వాసుడు బాహ్యముగా ప్రాపంచిక సమావేశమైనను అందులో కూడ అల్లాహ్ తఆలాను స్మరించును. ప్రాపంచిక పనులు చేయుచు కూడ అతడు పనికిమాలిన పనుల నుండి దూరముండును. అతని హృదయం ప్రాపంచిక కార్యములో నిమగ్నమైనను అది దేవుని స్మరణ నుండి ఆ విశ్వాసిని దూరముగా ఉంచలేదు. ఒక విశ్వాసి ప్రాపంచిక కార్యక్రమాలను నిర్వహించినను ఇతరులను మోసం చేయాలని, ఇతరుల హక్కులను హరించివేయాలని ఆలోచించడు. కాని నేడు ప్రాపంచిక కార్యక్రమములు నిర్వహించేవారు, రాజకీయ ప్రయోజనం పొందేవారు ఇలాగే ఆలోచిస్తుంటారు. కావున విశ్వాసులు ఎల్లప్పుడు దైవభీతిని గుర్తుంచుకోవలెను. ఒక విశ్వాసి ఈ విషయాలను ఎల్లప్పుడు పాటిస్తాడనే నమ్మకంను కల్గి ఉండవచ్చును.

సమావేశముల గురించి విశ్వాసులకు పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా ఇట్లు బోధించెను. దుష్టత్వము, తిరుగుబాటు, పాపములతో పవిత్రమై, ప్రవక్త అవిధేయతతో తప్పించుకొంటూ దైవభీతిని అనుసరించు సమావేశములుండవలెను. కాని నేడు ముస్లిముల అధిక సమావేశములు ఇందుకు భిన్నముగా యుంటున్నవి. ముస్లిములను నాశము చేయు ప్రయత్నములలో నిమగ్నమై ముస్లిములే ప్రణాళికలు రచిస్తున్నారు. అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను.

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْۤا اِذَا تَنَاجَيْتُمْ فَلَا تَتَنَاجَوْا بِالْاِثْمِ وَالْعُدْوَانِ وَمَعْصِيَتِ الرَّسُوْلِ وَتَنَاجَوْا
بِالْبِرِّ وَالتَّقْوٰى ؕ وَاتَّقُوا اللّٰهَ الَّذِيْۤ اِلَيْهِ تُحْشَرُوْنَ

(అల్ ముజాదిలహ్:10) అనగా ఓ విశ్వాసులారా! మీరు పరస్పరము రహస్య సలహాలు చేయునప్పుడు, పాపము, ఎదురు దిరుగుదనము, ప్రవక్తకు అవిధేయత తెలుపు అంశములను చర్చించకుము. సత్కార్యము, అల్లాహ్‌తో భయపడు అంశములను గూర్చి చర్చించుము. అల్లాహ్‌కు భయపడుము. అతని సన్నిధిలో మీరు ప్రోగు చేయబడుదురు.

కాని నేను చెప్పినట్లు అల్లాహ్ తఆలా ఆదేశమును ముస్లిములు విస్మరించిరి. పరస్పర విభేదాలు తారా స్థాయికి చేరినవి. رُحَمَآءُ بَيْنَهُمْ విశ్వాసులు పరస్పరం ప్రేమానురాగముతో యుండుట వారి గుర్తింపని అల్లాహ్ తఆలా తెలిపెను. కాని وَّقُلُوْبُهُمْ شَتّٰى వారి హృదయములు పగిలియుండునని అవిశ్వాసుల స్థితి గురించి అల్లాహ్ తఆలా తెలిపిన స్థితి మనకిక్కడ కనిపించుచున్నది. పరస్పరము, ఇతరులతో కూడ రహస్య ఒప్పందముల రూపంలో అల్లాహ్ తఆలా, అతని ప్రవక్తకు అవిధేయత వహించుచు, దైవభీతికి దూరముగా ఇక్కడ సలహాలు జరుగుచున్నవి. దైవభీతి ఇసుమంత కూడ లేదు. ఎవరి ఆస్థానములో మీరందరు చేర్చబడుదురో ఆ అల్లాహ్‌తో భయపడుమని అక్కడ ప్రభుత్వములు, ధనములు, పశ్చిమ శక్తుల ఆశీర్వాదము పనికి రాదు. అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త ఆదేశములను పాటించని, ధర్మనిష్టాపరత నుండి దూరమైన వారిని శిక్ష నుండి అక్కడ ఏ పెద్ద శక్తి రక్షించలేదని అల్లాహ్ తఆలా బోధించుచున్నాడు.

వాస్తవము ఏమనగా ముసల్మానులుగా గుర్తింపు పొంది, ప్రాపంచిక ప్రయోజనాల వెనుక పరుగెత్తడం, ప్రపంచ సాధనయే తమ లక్ష్యముగా భావించడం బహిర్గతం చేయునదేమనగా ముసల్మానులకు దేవుని ఉనికిపై విశ్వాసము, నమ్మకము పోయినది. అలా కాకుండా అల్లాహ్ తఆలా ఉనికిపై కొంచమైనా విశ్వాసము, నమ్మకమున్నచో ముస్లిం రాజకీయ నాయకుల స్థితి ఇట్లుండేది కాదు. ఏది ఏమైనా కూడ నేటి కాలంలో మనపై కూడ కొన్ని బాధ్యతలు గలవు. అవి ఏమిటనగా పై ఆలోచనల నుండి మనలను మనము రక్షించుకుంటూ, తమలో దైవభీతిని, నిష్టాపరతను పెంచుకుంటు, మనకు పరిచయం ఉన్న మన ప్రాంత, మన వీదిలో ఉన్న అహ్మదేయతరులందరికి తమ సామర్థ్యం మేరకు మీరు నడుస్తున్న విధానం వలన కేవలం మీరు ముస్లిమేతర శక్తులకు పూర్తిగా బానిసలుగా మారడమే గాకుండా దేవుని శిక్షకు కూడ కారకులగుదురని, పైగా ఏ ప్రాపంచిక స్థోమత కోసం మీరు ప్రయత్నిస్తున్నారో అది కూడ మీ చేయి జారిపోవునని విడమర్చి చెప్పవలెను. ఎందుకనగా మీరు ఏనాడో ధార్మికతను వదిలివేశారు. కావున నేడు కూడ సమయం ఉన్నది, అందుకే మీలో దైవభీతిని, నిష్టాపరతను పెంచుకొనుటకు ప్రయత్నించుము. లేనిచో సర్వం మీ నుండి దూరమగును.

ప్రాపంచిక సమావేశాల వేదికలలో యు.ఎన్.ఓ కూడ ఒక వేదికయే. కొన్ని రోజుల క్రితమే అక్కడ ఒక సమావేశాన్ని నిర్వహించారు. అందులో అమెరికా అధ్యక్షుడు కూడ ఉపన్యసించెను. వారి ఉపన్యాసంను విన్న తరువాత ఇక్కడి పాశ్చాత్య దేశ పత్రికల వారు, విశ్లేషకులు అమెరికా అధ్యక్షుని ఉపన్యాసం వలన ప్రపంచంలో శాంతి నెలకొనుటకు బదులు ప్రపంచంలో యుద్ధ వాతవరణం నెలకొనుటకు అనుకూలముగా ఉన్నదని వ్రాసిరి. అంతేగాకా అతని ఉపన్యాసం వలన కొన్ని ముస్లిం దేశాలు ప్రత్యేకించి సౌది అరబ్ సంతోషాన్ని వ్యక్తపర్చిన వాస్తవానికి ఇది ప్రపంచములో అశాంతిని నెలకొల్పునట్టి, ప్రపంచమును యుద్ధమునకు సిద్దము చేస్తున్నట్లు గలదని కూడ వారు నిర్భయముగా వ్రాసిరి.

అందుకే ముస్లిం ప్రభుత్వాలు దైవాదేశాలను ఎల్లప్పుడు దృష్టియందుంచు కోవాలి. అన్ని రకాల చెడుల నుండి విభేధాల నుండి దూరముండుటకు ప్రయత్నించాలి. ముస్లిం దేశములలో సంభవించుచున్న విషయముల దృష్ట్యా నేనీ అభిప్రాయాన్ని వెల్లడించాను. కాని మనము కూడ మన స్థితులను గమనించుకోవలెను. జమాఅత్ అభివృద్ధి చెందు విషయమును షైతాన్ ఎన్నడు ఇష్టపడదు. షైతాన్ తన స్వభావము వలన మనలో కూడ ఆందోళన, విభేదము సృష్టించుటకు ప్రయత్నించును. ఒక చోట గుమికూడి కూర్చొని స్థానిక లేదా నగర జమాఅత్ వ్యవస్థ లేదా దేశ జమాఅత్ వ్యవస్థ గురించి చర్చించుకొనేవారు షైతాన్ మోసమునకు గురవుతారు. షైతాన్ సానుభూతితో దాడి చేయును. యదార్థముగా జమాఅత్ వ్యవస్థకు వ్యతిరేకులు కాని వారు కూడ ఇటువంటి సమావేశములలో చేరుతారు. ఇష్టమొచ్చినట్లు గుంపులుగా ఏర్పడి ఎంతో రహస్య విషయములు మాట్లాడుకున్నట్లు, చాలా ముఖ్యమైన విషయములు చర్చించుకున్నట్లు, జమాఅత్ బాధ కలిగిన వారిగా మాట్లాడుకోవడం చాలా తప్పుడు పద్ధతి. వారు అలజడి సృష్టించువారని వీరు గుర్తించరు. పైగా వారు చూపించే సానుభూతికి వారే చెప్పేదే సరైనది. సంస్కరణల ఆవశ్యకత చాలా ఉన్నదని వీరు కూడ గ్రుడ్డిగా నమ్ముతారు. ఒకవేళ ఏదేని విషయంలో సంస్కరణకు ఆవశ్యకత ఉన్నచో ఆయా కేంద్రియ కార్యవర్గమునకు, లేదా వారి పై అధికారులకు, లేదా వర్తమాన ఖలీఫా గారికి ఆ విషయంను తెలియజేసి మౌనంను పాటించవలెను. పాపము, దౌష్ట్యము, ప్రవక్త అవిధేయత, ధర్మనిష్టాపరతకు దూరమైన సంకేతములివి. ఇటువంటి సమావేశముల నుండి దూరముండుమని అల్లాహ్ తఆలా విశ్వాసులకు సూచించెను.

ఒక పదవిదారునికి వ్యతిరేకంగా లేదా అమీర్‌నకు వ్యతిరేకంగా కేంద్రమునకు ఫిర్యాదు చేయగలరు, వర్తమాన ఖలీఫాకు చెప్పగలరు. అనంతరం జమాఅత్ సభ్యుల బాధ్యత ముగిసిపోను. ఏ సమస్యను ఏ విధముగా పరిష్కరించాలో వర్తమాన ఖలీఫా బాధ్యత. కాని ప్రతి ఒక్కరు దుఆ తప్పక చేయవలెను. ఒక దుఃఖముతో దుఆ చేయవలెను. అల్లాహ్ తఆలా ప్రతి దుష్టత్వమును జమాఅత్ నుండి పారదోలును గాక! శ్రామికులు జమాఅత్‌నకు సదా లభించుచుందురు గాక!

అల్లాహ్ తఆలా జమాఅత్‌నకు అభివృద్ధి ప్రసాదించిన కొద్ది షైతాన్ పన్నాగములు పన్నునను ఈ ముఖ్యమైన విషయమును ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవలెను. ఆదిలోనే షైతాన్ విశ్వాసులను మోసగింతునని తెలిపి, అనుమతి తీసుకొనెను. అహ్మదియ్యా జమాఅత్ వ్యతిరేకులు బహిరంగంగా జమాఅత్‌నకు విరుద్ధముగా ప్రణాళికలు రచించుచు పీడనము సృష్టించుటకు అమాయకులను, బలహీన విశ్వాసులను సానుభూతి పేరుతో ఉపయోగింతురు.

కనుక ఈ విషయములో ప్రతి అహ్మది జాగ్రత్తగా యుండవలెను. ప్రతి బాహ్యాంతర పీడనము నుండి అల్లాహ్ తఆలా జమాఅత్‌ను రక్షించుగాక! పుణ్యము, దైవభీతి సమావేశములో కూర్చొనుటకు, దానిలో భాగమగుటకు సదా అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! పాపము, దుష్టత్వము, ప్రవక్త అవిధేయత, దైవభీతి రహిత సమావేశముల నుండి రక్షించుగాక!

విభిన్న సమావేశములు వాటి వివిధ స్థితిగతుల గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పలు ఆదేశములు గలవు. వారి నిజ దాసుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఆదేశములు కూడ గలవు. వాటినిప్పుడు నేను ప్రస్తావింతును. విశ్వాసుల సమావేశం ఏ విధముగా ఉండవలెను. ఒకవేళ విశ్వాసునికి అనుగుణమైన సమావేశం కానిచో అక్కడ ఎలాంటి పద్ధతిని అనుసరించాలి? అనే విషయాలను తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి:

" మా విధానం ఏమిటనగా ఒకవేళ మాట్లాడ దలచుకున్నచో పూర్తిగా మాట్లాడుము, లేనిచో మౌనంను పాటించుము. ఏదేని సమావేశములో అల్లాహ్, అతని ప్రవక్తను అపహాస్యమునకు గురిచేయుచున్నచో అక్కడి నుండి వెళ్లిపొమ్ము. ఫలితముగా మీరు వారిలో పరిగణింపబడరు, లేదా చెడకు స్పష్టముగా సమాధానమివ్వగలరు. ప్రతి విశ్వాసి ఈ విధానమునే పాటించాలి. రెండే రెండు విషయాలు, ఒకటి సమాధానం ఇవ్వుము లేదా అక్కడి నుండి వెళ్ళిపొమ్ము. అంతేగాని అక్కడే కూర్చొని వారి మాటలలో మాటలు కల్పుచూ ఉండడం, మరియు ఇతరులకు వినిపించని విధముగా సమాధానం ఇవ్వడం ధాంబిక మనబడును. "

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 130, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

సమావేశములో కూర్చొని, పిరికితనంతో లేదా భయంతో వారి మాటలకు ఒక ప్రక్క తల ఊపుచు, మరొ ప్రక్క మీరు చెప్పేది సరైనది కాదని నెమ్మదిగా సమాధానం ఇవ్వడం, మీరు తప్పుగా మాట్లాడుచున్నారని, ఇలా మాట్లాడం సబబు కాదని గట్టిగా, బహిరంగముగా చెప్పక పోవడం దాంబికమనబడును. ఇది విశ్వాసునికి తగదు. ఎక్కడైనా ధర్మాన్ని అపహాస్యం చేస్తున్నచో, ధర్మానికి నష్టం వాటిల్లునట్లు పన్నాగాలు చేస్తున్నచో, లేక ప్రజల హృదయాలలో అనుమానాలను సృష్టిస్తున్నచో అదే విధముగా అల్లాహ్, అతని ప్రవక్త లేదా అతని సంస్థ వ్యవస్థకు విరుద్ధముగా ఏదైనా విన్నచో ప్రతి స్పందనగా విశ్వాసి వాటిని గట్టిగా ఖండించవలెను. ఇదే ఒక విశ్వాసి ప్రతిఘటన కావలెను. అంతేగాకా అలా మాట్లాడుకునే వారితో ఒకవేళ మీరు ఈ విషయాలను సరైనవి భావించినచో వెంటనే వర్తమాన ఖలీఫాకు లేదా కేంద్రీయ కార్యలయమునకు సమాచారంను అందించండి కాని ఇలా మాట్లాడుకోవడం సరైన పద్ధతి కాదని నచ్చజెప్పాలి. ఇటువంటి సమావేశములలో కూర్చొని మనసులోనే ఖండించి స్పష్టముగా ఖండించనిచో ఇది దాంబికమగునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిరి. ఒక విశ్వాసునికిది తగదు. ధర్మ విషయము, వ్యవస్థ విషయములలో పౌరుషము చూపవలెను. పౌరుషము రెండు రకాలుగా చూపవచ్చును. ఒకటి స్పష్టముగా సమాధానమివ్వగలరు లేదా ఆ సమావేశమును వీడి పోవలెను.

ఈ పద్ధతినే అల్లాహ్ తఆలా సూచించగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ వివరించిరి. ఒక కథనములో ఇట్లు గలదు. ఒక అనుచరుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఓ దైవ ప్రవక్తా! నాకొక ఉపదేశము చేయగలరని వేడుకొనెను. అందుకు వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. దైవభీతిని అలవర్చుకొనుము. ఏదేని ఒక జాతి సమావేశములో పాల్గొన్నప్పుడు నీకు నచ్చిన విషయములు మాట్లాడుకుంటున్నచో అక్కడ నిలబడుము. (అనగా తప్పుడు మాటలు, పీడనము సృష్టించు మాటలు మాట్లాడుకోగా పుణ్య మాటలు మాట్లాడుకొంటున్నచో అక్కడ నిలబడుము.) నీకు నచ్చని మాటలు వారు మాట్లాడుకుంటున్నచో ఆ సమావేశము నుండి వెళ్లిపొమ్ము.

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 6, పుట 368, హదీస్ 18927)

ఎలాంటి సమావేశాలు ఒక విశ్వాసికి అనుగుణముగా ఉండవు అనే విషయాన్ని కూడ వారు (స) తెల్పిరి. వారికి అనుగుణమైన విషయాలు కావంటే వారి సొంత విషయాలు కావు. కేవలం జమాఅత్‌కు మరియు నిర్వాహన వ్యవస్థకు వ్యతిరేకముగా మాట్లాడు విషయాలు. అలాంటి సమావేశాల నుండి దూరముగా ఉండవలెను. నేను ముందుగా తెల్పినట్లు అనుగుణము కాని విషయాలు ఏమిటో వాటిని కూడ వారు (స) తెల్పిరి: ఒక ఉల్లేఖనంలో ఇలా గలదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. ఒక వ్యక్తి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను మేమెవరి సమావేశములలో పాల్గొనాలని అడిగెను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఎవరిని చూచి మీకు అల్లాహ్ గుర్తుకు వచ్చునో, ఎవరి మాటలతో మీ ధార్మిక విద్య పెరగునో, ఎవరి కర్మలతో మీకు ప్రళయ దినము గుర్తుకు వచ్చునో వారి సమావేశములలో మీరు పాల్గొనగలరు.

(కన్‌జులే ఆమాల్ సంపుటి 9, పుట 77, హదీస్ 25582)

తన సమావేశములను ఎన్నుకొనేటప్పుడు ఒక విశ్వాసి పాటించవలసిన ముఖ్యమైన నియమమిది. దేవుని ప్రస్తావన జరుగే సమావేశాలనే ఎంచుకోవాలి. దేవుని వైభమును గూర్చి చర్చించుకొను సమావేశాలను ఎంచుకోవాలి. ధార్మిక విజ్ఞానం అధికమయ్యే సమావేశాలనే ఎంచుకోవాలి. నేటి కాలంలో ధార్మిక విజ్ఞానం ప్రతి అహ్మదియునికి అవసరం. ప్రచారం కోసం, ప్రచార కార్యకర్తలుగా ఉండడం కోసం, శిక్షణ తరగతుల కోసం ఈ విషయాలు చాలా ముఖ్యం. ఈ విషయాలే ప్రళయ కాలంను గుర్తు చేయును. కేవలం ప్రాపంచిక మేరుగులే సర్వస్వం కాదని, ప్రాపంచిక సంపద, విలాసాలే అన్ని సుఖాలను కల్గించవని, కేవలం దేవుని ప్రీతియే ఒక విశ్వాసి లక్ష్యం కావలెననే విషయాల వైపు దృష్టి మళ్ళించును.

మొదటి హదీస్‌కు వివరణ తెలిసింది. ఒకవేళ కేవలం ప్రాపంచిక సమావేశములే జరుగుచున్నచో అవి ఒక విశ్వాసికి నచ్చకూడదు. అటువంటి సమావేశముల నుండి వెంటనే లేచి వెళ్లిపోవలెను. ఇటువైపు మనము దృష్టి సారించినచో మన పెద్దలు, మన యువకులు అనేక పాపముల నుండి రక్షణ పొందెదరు.

నేటి యువతరం విభిన్న సమావేశాలలో పాల్గొంటుంది. సరాదా కార్యక్రమాలతో కూడిన ప్రతి సమావేశంలో వారు పాల్గొంటారు. ముచ్చట్లతో కాలాన్ని గడిపేస్తుంటారు. ఈ పాశ్చాత్య దేశ సాంస్కృతి వలన మన యువకులు కూడ ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనలనే ఆలోచనలో ఉన్నారు. ఇలాంటి కార్యక్రమాల నుండి తమను తాము రక్షించుకోవాలనే విషయాన్ని ప్రతి విశ్వాసి గుర్తుంచుకోవాలి. ప్రతి పనికి కొన్ని హద్దులు ఉంటాయి. వాటిని దాటకుండా చూసుకోవాలి. కొన్ని కొన్ని సందర్భాలలో జమాఅత్‌లో కూడ ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటాయి. చెడు స్నేహాలకు అలవాటు పడి, చెడు కార్యక్రమాలలో పాల్గొని మన యువకులు వాటికి ప్రభావితులై తప్పుడు పనులు కూడ చేస్తుంటారు. వాటి వలన ఇతరులకు నష్టం వాటిల్లుతుంది. పొరుగు వారికి కష్టం కల్గుతుంది. బాట సారులకు ఇబ్బంది కల్గుతుంది. ఏదేని చోటుకు వెళ్ళినచో సరదా పేరుతో నష్టమును కల్గించే పనులు చేస్తుంటారు. ఒకవేళ వారు జమాఅత్ యువకులను ప్రజలకు తెలిసినచో వారి వలన జమాఅత్‌కు కూడ చెడ్డ పేరు వస్తుంది. తలవంపులు కూడ వస్తాయి.

కావున తల్లి దండ్రులు తమ పిల్లల స్నేహితులపై, వారు పాల్గొనే కార్యక్రమాలపై ఎల్లప్పుడు ఒక కన్నేసి ఉంచాలి. తద్వారా యవ్వనంలో అడుగు పెడుచున్న మన యువకులను అన్ని రకాల చెడు స్నేహాల నుండి, చెడు కార్యక్రమాల నుండి దూరంగా ఉంచవచ్చును. అంతేగాకా తల్లి దండ్రులు

తమ పిల్లలకు శిక్షణ పరమైన కోణంలో ప్రయోజనం చేకూర్చే భేటిలను నిర్వహించవలెను.

మరొక సందర్భములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెల్పిరి: ఏదేని ఒక జాతి వారు మస్జిద్‌లో నమాజ్ తరువాత పవిత్ర ఖుర్ఆన్ పఠణము చేసి, పరస్పరం బోధనల కోసం భేటి అయినచో అల్లాహ్ తాలా వారికి ప్రశాంతతను కల్పించును. దేవుని కరుణ వారిని కప్పిపుచ్చును. దైవ దూతలు వారిని తమ ఆధ్వర్యంలో ఉంచుకొందురు.

(సహీ ముస్లిం కితాబుల్ జ్జిక్ర్....హదీస్ 6853)

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్‌కు ఇలాంటి అవకాశాలు వస్తుంటాయి. వస్తాయి. ప్రపంచములోని అన్ని చోట్ల స్థానిక జమాఅత్ జల్సాలను నిర్వహిస్తుంటారు. ఇజ్తిమాలను నిర్వహిస్తుంటారు. వాటిలో శిక్షణను గూర్చిన కార్యక్రమాలు కూడ ఉంటాయి. విజ్ఞానంను పెంచే కార్యక్రమాలు కూడ ఉంటాయి. అల్లాహ్ తాలా నామ స్మరణంను, జ్ఞాపకంను గుర్తు చేయు కార్యక్రమాలు కూడ ఉంటాయి.

నేడు ఇక్కడ మహిళల వార్షిక సమావేశం నిర్వహించబడుచున్నది. కావున వారి సమావేశాలలో ధార్మిక, ఆధ్మాత్మిక విజ్ఞానంను పెంపొందించు కార్యక్రమాలు అధికముగా ఉండుటకు మహిళలు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. మహిళలు కూడ జాతరలో పాల్గొనుటకు రాలేదనే విషయంను గుర్తుంచుకోవాలి. ఇజ్తిమాలో పాల్గొను లక్ష్యమును పూర్తి చేయువారు కావలెను. శాశ్వతముగా ధార్మిక, ఆధ్యాత్మిక సమావేశాలను నిర్వహించాలి. కార్యక్రమాల మధ్యలో అటు ఇటు తిరగకుండా, అనవసర విషయాలను చర్చించుకోకుండా ప్రయోజనకరమైన విషయాలను మాత్రమే మట్లాడుకోవాలి. కాలయాపన చేస్తూ సమయాన్ని వృధా చేయకుండా తగు జాగ్రతలు తీసుకోవాలి.

మరొక సందర్భములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెల్పిరి: ఎవరైనా ఏదేని సమావేశంలో కూర్చున్నచో, ఆ సమావేశంలో దైవ స్మరణం చేయకుండ ఉన్నచో వారు ప్రళయ కాలం నాడు అసూయతో తమను తాము చూసుకొందురు.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 2, పుట 724, హదీస్ 7093)

అందుకే ఇజ్తిమాలో పాల్గొను వారు తమ పాల్గొను లక్ష్యమును పూర్తి చేయుటకు ప్రయత్నించవలెను. అనవసర విషయాలను చర్చించి, వేళ కోళాలతో సమయాన్ని వృధా చేయకుండా దైవ నామస్మరణతో, సత్కార్యపు విషయాలను వినుటకు ప్రయత్నించవలెను. ఫలితముగా మన సమావేశాలు ప్రళయకాలం నాడు అసూయ చెంద కుండా ఉండును.

దైవభీతిని అలవర్చుకొనుటకు, దైవభీతిపై ఆచరించువారిని అనుసరించు విషయంను గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు ఎలాంటి ఉపదేశమును అందించారు?. అని చూసినచో ఒక ఉల్లేఖనం ఇలా గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి: మీరు విశ్వాసుల కాదని అవిశ్వాసుల చెంత చేరకుము. దైవభీతి గలవారిని వీడి మరొకరితో భోజనం చేయకుము.

(సునన్ అబీ దావూద్, కితాబుల్ అదబ్ హదీస్ 4832)

వివిధ జాతులకు చెందిన వారితో మానవునికి ఈ ప్రపంచములో పరిచయాలు కల్గుతాయి. మానవుడు వారిని కలుస్తుంటాడు. ముస్లిమేతరులతో కూడ కూర్చుంటాడు, నిలబడుతాడు. అవిశ్వాసులతో అన్ని విషయాలలో పూర్తిగా దూరముగా ఉండడం అనేది ఏ విశ్వాసికి సాధ్యం కాదు. కావున వారు తెల్పిన ప్రవచనం యొక్క అర్ధం ఏమిటనగా, మీ ప్రగాడ స్నేహం, మీ అధిక కలసి మెలసి ఉండడం, మీరు గడిపే అధిక సమయం, మీరు పాల్గొనే సమావేశాలు మీ విశ్వాసాన్ని పటిష్టం చేయునవై, మీలో ఆధ్యాత్మిక చింతనను పెంచేవిగా ఉండాలి. తద్వారా మీరు కూడ దైవభీతిలో వృద్ధి చెందుతూ సత్కార్యములు చేయు వారగుదురు.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: మనస్సును సంస్కరించుకొను మార్గాలలో ఒక మార్గంను అల్లాహ్ తాలా కూనూ మఅ స్వాదిఖీన్ అని తెలుపడం జరిగింది. అనగా ఎవరైతే తమ మాటల ద్వారా, తమ ఆచరణల ద్వారా మరియు విజ్ఞానంలో, ఆధ్యాత్మికతలో సత్యతపై నిలచిఉందురో వారితోనే మీరు కలసి మెలసి ఉండండి. ఈ ఆదేశమునకు ముందు యా అయ్యు హల్లజీన ఆమను ఉత్తకుల్లాహ్ అని పిలిచెను. అనగా ఓ విశ్వాసులారా! అల్లాహ్ యొక్క భీతిని అవలంభించుడు. ఈ సూక్తి అర్థం ఏమిటనగా ముందుగా విశ్వాసులుగా మారవలెను. ఆ తరువాత సాంప్రదాయం ప్రకారం చెడు ప్రాంతాలన్నింటికి దూరముగా ఉండుము. కేవలం సత్యవంతుల సాన్నిహిత్యంనే ఎంచుకొనుము. స్నేహ ప్రభావం వ్యక్తులపై చాలా అధికముగా ఉంటుంది. ఆ ప్రభావం లోలోపలే చూపుతూ వెళ్ళుతుంది. ఒకవేళ ఏ వ్యక్తి అయినా వ్యభిచారులతో ఉంటూ నేను వ్యభిచారం చేయాలనే ఉద్దేశంతో వారి వద్దకు వెళ్ళడం లేదని ఎన్ని సార్లు వాధించినను అతడు ఏదో ఒక రోజు వ్యభిచారపు ఊబిలోకి దిగును. ఎందుకనగా స్నేహంలో తప్పకుండా ప్రభావం ఉండును. అదే విధముగా ఒక వ్యక్తి మధ్యం దుకాణం వద్దకు రోజు వెళుచూ నేను మధ్యం సేవించుటకు అక్కడికి వెళ్ళడం లేదని ఎన్ని సార్లు వాధించినను అతడు తప్పక ఒక రోజు మధ్యానికి అలవాటు పడును. "

(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 247)

అందుకే ఎల్లప్పుడు చెడు స్నేహాల నుండి దూరముండవలెను. ప్రాపంచిక వ్యవహారాలలో సాధారణముగా ప్రజలతో సంబంధాలు కొనసాగుతాయి. నేను ముందుగా తెల్పినట్లు అన్యులతో ఇక్కడి ప్రజలు ఈ విషయాన్ని కూడ స్వీకరిస్తారు. మా భర్తలు చాలా మంచి వారు, కాని వారు చెడు స్నేహాలు చేయడం వలన, వారి కాలక్షేప భేటిలో పాల్గొనడం వలన, వారి చెడు కార్యక్రమాలలో పాల్గొనడం వలన వారు చెడ్డ వారిగా మారిపోయారని మన జమాఅత్ మహిళలతో ఇక్కడి మహిళలు చెప్పుకుంటారు. ముస్లిమేతరులకు కూడ ఈ విషయం ఇప్పుడిప్పుడే అర్థం అవుతుంది. అందుకోసమే మనము చాలా వరకు జాగ్రతలు తీసుకోవాలి. ఈ అలవాట్లను దూరం చేసుకోవాడానికే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా తెలియజేసిరి. మీరు అధార్మికులతో అధికముగా తిరగడం, కలసి మెలసి ఉండడం భోజనం చేయడం, త్రాగడం వంటి చేసినచో అవి మిమ్ములను ధార్మికత నుండి, దైవభీతి నుండి దూరము చేయును. ప్రచారం కోసం, సన్మార్గం చూపుటకై వారితో సంప్రదింపులు జరుపవచ్చును. అలా కానిచో మనము ఇతరులకు ప్రచారం చేయలేము. కాని అందుకోసం వారిని మన సమావేశాలలో పాల్గొనునట్లు చేయాలి. ఎందుకనగా ఇవి సన్మార్గమును చూపు సమావేశాలు, ఇవి తప్పకుండా తమ ప్రభావంను చూపును. అనేక మంది అన్యులు మన కార్యక్రమాలలో, సమావేశాలలో పాల్గొంటూ ఉంటారు. ఇక్కడికి వచ్చిన తరువాత మా ఆలోచనలు, మా అభిప్రాయాలు పూర్తిగా మారినవని తమ అభిప్రాయాలను కూడ తెల్పుతూ ఉంటారు.

స్నేహపు ప్రభావంను గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు తెల్పిరి: "మానవుడు ఒక సత్యవంతునితో ఉన్నతో అతనిలో కూడ సత్యగుణం తన ప్రభావంను చూపును. కాని ఎవరైతే సత్యవంతులను వీడి దుష్టులను, దుర్మార్గులను తమ మిత్రులుగా చేసుకుందురో వారిలో చెడు గుణం ప్రభావిత మవును. అందుకోసమే దైవ గ్రంథములో, హదీసులలో చెడు స్నేహాల నుండి దూరముగా ఉండుమని పదే పదే హెచ్చరించడం జరిగింది. అంతేగాకా ఎక్కడైతే అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను కించపరుచెదరో, ఆయా ప్రాంతాల నుండి వెంటనే వెళ్ళి పోవలెను. అలా కాకుండా ఆ అవమానంను విన్న తరువాత కూడ అక్కడి నుండి వెళ్ళిపోనిచో వారు కూడ అవమానించిన వారిలోనే లెక్కించ బడుదురు."

మరల వారిట్లు తెల్పిరి: " సత్యవంతులు, సన్మార్గమును అవలంభించు

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday, 19-26 Oct 2017 Issue No. 42- 43

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com

ANNUAL SUBSCRIPTION:Rs.300/- (Per Issue: 6/- ) (WEIGHT: 20-50, grms / issue)

వారితో ఉండే వారు కూడ సత్యవంతులుగానే పరిగణింప బడుదురు. అందుకోసమే మానవుడు కూనూ మఅ స్వాదిఖీన్‌ను ఆచరించి చూపవలసిన అవసరం ఎంతైన గలదు. హదీస్‌లో ఈ విధముగా పేర్కొనడం జరిగింది. అల్లాహ్ తాలా దేవ దూతలను ప్రపంచములో విహరించుటకు పంపును. అప్పుడు వారు సత్యవంతుల సమావేశాలలో పాల్గొంటాయి. వారు తిరిగి దేవుని వద్దకు వెళ్లినప్పుడు మీరు ప్రపంచములో ఏమి చూశారు? అని అల్లాహ్ తాలా వారిని ప్రశ్నించును. అందుకు వారు మేము ప్రపంచములో నిన్ను సుత్తించూ ఒక సమావేశంను చూశాము. కాని ఒక వ్యక్తి అందులోని వాడు కాదని తెల్పును. అందుకు అల్లాహ్ తాలా లేదు అతడు కూడ వారిలోని వాడే అని వారికి తెలుపును. ఎందుకనగా ఇన్నహుం ఖౌముస్ లా యష్కు జలీసుహుం. సత్యవంతుల సమావేశాల నుండి ఎంత ప్రయోజనం ఉన్నదో ఈ దైవ వాక్కు ద్వారానే తెలుస్తుంది. ఇలాంటి వారి సాన్నిహిత్యంను వీడువారు ఎంతటి దురదృష్టవంతులు.” (మల్ఫూజాత్ సంపుటి 6, పుట 249)

కావున విశ్వాసుల, సత్యవంతుల సమావేశాలలో పాల్గొనువారు దేవుని ప్రీతిని పొందు వారగుదురు. వీరి సమావేశాలు దైవ నామ స్మరణలతో నిండి ఉండును.

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: “ అనేకులు నోటి ద్వారా దేవున్ని అంగీకరించినను, వారి హృదయాలను చూసినచో వాటిలో నాస్తికత్వం కనిపించును. ఎందుకనగా వారు ప్రాపంచిక వ్యవహారాలలో నిమగ్నమైనచో వారు దేవుని వైభవం, అతని కోపంను పూర్తిగా మరచిపోవుదురు. అందుకోసమే మీరు దుఆలలో అల్లాహ్ తాలాను విజ్ఞానాన్ని ప్రసాధించమని అడుగుము. విజ్ఞానం లేకుండా ఖచ్చితమైన నమ్మకం కలుగదు. దేవున్ని విస్మరించడం మరణంతో సమానమని తెలుసుకున్నప్పుడే ఆ నమ్మకం కల్గుతుంది. పాపాల నుండి కాపాడుకొనుటకు దుఆలు చేస్తూనే అందుకు తగిన వ్యూహ్యాలు రచించుకొనుము. పాపములకు దారి తీయు నటువంటి అన్ని రకాల సమావేశాల నుండి, కార్యక్రమాల నుండి ఎల్లప్పుడు దూరముగా ఉండుము. వెను వెంటనే దుఆలు కూడ చేస్తూ ఉండుము. విధి నిర్ణయం వలన దేవుని నుండి వచ్చే కష్టాలు దైవ సహాయం పొందనంత వరకు దూరము కాలేవు. మనము సలుపే ఐదు పర్యాయపు నమాజ్‌లలో కూడ ఈ విషయమే తెలుపబడింది. ఎప్పటి వరకైతే అతడు తన మనస్సును అదుపులో పెట్టుకొని ఏకాగ్రతతో నమాజ్ సలుపడో అప్పటి వరకు అతని నమాజ్ నమాజ్‌గానే పరిగణించబడదు. నమాజ్ అనగా ఆసనాలు వేయడం, నామ మాత్రముగా సల్పడం కాదు. నమాజ్‌ను మనస్సు కూడ భావించుకుంటు, భయాందోళనతో ఆత్మ కరిగి దేవుని సన్నిధిలో మోకరిల్లడం. సాధ్యమైనంత వరకు భక్తిని కల్గించుకొనుటకు ప్రయత్నించుము. ఆవేధనతో దుఆలు చేయుము. మనసును అంటిపెట్టుకున్న వ్యసనాలు పాపాలు దూరం కావలెను. ఇలాంటి నమాజ్‌లే సత్ఫలితమును ఇచ్చును. ఒకవేళ అతడు ఈ విధానం పై స్థిరంగా ఉన్నచో ప్రతి పగలు, ప్రతి రాత్రి అతని హృదయంపై ఒక వెలుగు పడుతున్నట్లు అతడు చూసును. మనోవాంచలు అన్నియు అంతమవును. ”

(మల్ఫూజాత్ సంపుటి 7, పుట 123)

అనగా దేవుని వద్దనే చెడును దూరం చేయు ఔషదం కలదు. అందుకే అతని ముందు మ్రోకరిల్లుము. ప్రపంచము దాని చెడు ప్రభావంల నుండి, చెడు సమావేశాలు, వాటి చెడు ప్రభావాల నుండి ఎల్లప్పుడు కాపాడమని అతని సాహాయంను కోరవలెను.

ఒక ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు. ఆం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సమావేశాలను ముగిస్తూ అక్కడి నుండి లేచునప్పుడు ఈ దుఆను చదువే వారు. ఓ అల్లాహ్ నీవు పవిత్రుడవు. నీ స్తోత్రం సాక్షిగా చెబుతున్నా, నీవు తప్ప మరెవరు ఆరాధనకు అర్హుడు కాదని సాక్ష్యమిచ్చుచున్నాను. నేను నీ నుండి క్షమాపణలను కోరుకుంటున్నాను. నీ వైపే నా దృష్టిని కేంద్రీకరించాను.

(సునన్ అబి దావూద్, కితాబుల్ అదబ్, హదీస్ 4859)

మరొక సందర్భములో వారిట్లు తెల్పిరి: కొన్ని పదాలు ఈ విధముగా గలవు. సమావేశాల నుండి బయటకు వచ్చునప్పుడు ఏ వ్యక్తి అయినా వాటిని మూడు సార్లు పటించినచో అతడు చేసిన పాపములను అల్లాహ్ తాలా క్షమించును. మరేవరైనా ఈ పదాలను ఏదేని సమావేశంలో, దేవుని నామము స్మరించు సమయంలో పటించినచో వారికి పుణ్యఫలం కేటాయించబడును. ఆ పదాలు ఇలా గలవు. సుబ్ హానక అల్లాహుమ్మ వబి హందిక లా ఇలాహ ఇల్లా అంత అస్తఘ్ఫిరుక వ అతూబూ ఇలైక అనగా ఓ అల్లాహ్ నీవు నీ స్తోత్రంతో పవిత్రుడవు. నీవు తప్ప మరే ఆరాధ్య దైవం లేదు, నేను నీ నుండి క్షమాపణలు కోరుచున్నాను. నేను నీపైనే ఆధారపడి ఉన్నాను.

(సునన్ అబి దావూద్, కితాబుల్ అదబ్, హదీస్ సంఖ్య 4857)

అంతేగాకా అప్పుడప్పుడు నా ద్వారా జరుగే తప్పిదాలను, వాటి చెడు ప్రభావాల నుండి నన్ను దూరముగా ఉంచుమని దుఆ చేయవలెను. ఈ దుఆయే ఆ తప్పిదాల నుండి, వాటి చెడు ప్రభావాల నుండి రక్షించును. అంతేగాకా పుణ్య కార్యాల నుండి అధిక ప్రయోజనం పొందుటకు తగిన అవకాశాన్ని కూడ కల్పిస్తాయి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా దేవుని సహాయం లభించనంత వరకు మానవుడు వీటి నుండి విముక్తి పొందలేడు. అందుకోసమే ఎల్లప్పుడు దేవుని సహాయంను వేడుకోవలెను. దుష్ట సమావేశముల నుండి మనము సదా తప్పించుకొనుటకు, తెలియక పాల్గొనినను వాటి చెడు ప్రభావముల నుండి సరక్షితముగా యుండుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! సదా పవిత్ర సమావేశములను వెతుకుచు వాటిలో కూర్చొనువారమగుదుము గాక! ఆ సమావేశముల పవిత్రత, అల్లాహ్ తఆలా శుభము నుండి లబ్ది పొందునట్లుగా చేయుగాక! ఎల్లప్పుడు షైతాన్ దాడి నుండి రక్షించుగాక!. మనతో కరుణ, క్షమించు గుణముతో వ్యవహరించుగాక! సదా జమాఅత్, ఖిలాఫత్ వ్యవస్థతో జోడించియుంచుగాక! ప్రతి మోసగాని మోసముతో రక్షించుగాక! (ఆమీన్)

## ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పించుచు వారికి తారస పడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

***“అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం”***

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz